శుక్రవారం 27, డిసెంబర్ 2024
https://www.telugudesam.org




# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




### రూ.25 కోట్ల విలువైన భూ కబ్జాకు యత్నం

- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుడి ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన రెడ్డి సుబ్రహ్మణ్యం, మర్రెడ్డి

4

# మాజీ ప్రధాని మన్మోహన్ ఇకలేరు



అవిశ్రాంత యోధుడు, ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) ఇక లేరు. తీవ్ర అస్వస్థతకు గురై ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరిన ఆయన చికిత్స పొందుతూ గురువారం రాత్రి తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ సింగ్ ఉన్నత విద్యావంతుడు, ప్రఖ్యాత ఆర్థికవేత్త. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న దేశాన్ని గట్టెక్కించి అభివృద్ధిపథంలో పరుగులు పెట్టేలా చేసి ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా ప్రసిద్ధిగాంచారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు. ప్రధాని పీఠాన్ని అధిష్ఠించిన తొలి హిందూయేతర వ్యక్తి మన్మోహన్ సింగ్. ప్రజా జీవితం నుంచి నిశ్శబ్దంగానే వైదొలగినప్పటికీ దేశ ఆర్థిక రంగానికి వేసిన బలమైన పునాదులు ఆయనను ఎన్నటికీ గుర్తు చేస్తూనే ఉంటాయి.

- ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ కన్నుమూత
- ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు
- 2004-14 మధ్య ప్రధానిగా సేవలు
- తొలి హిందూయేతర ప్రధానిగా రికార్డు
- ఐదు పర్యాయాలు రాజ్యసభకు ఎన్నిక
- రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తీవ్ర విచారం

2



## సీఎంను కలిసిన పారిశ్రామికవేత్తలు

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఏపీలోని విశాఖపట్టణంతోపాటు నెల్లూరు జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కంపెనీల కార్యకలాపాలు, ఏర్పాటు చేసే పరిశ్రమలు, స్థానికంగా లభించే ఉపాధి వివరాలను వ్యాపార సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. సీఎంను కలిసిన వారిలో మెడిటాబ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ మితేష్ పటేల్, ఎస్‌సీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ఎస్‌సీ పటేల్, మాలెక్యుర్ కాటలిస్ట్ కంపెనీ సీఈఓ వెంకట బలగాని, డైరెక్టర్ డాక్టర్ భరత లక్ష్మి తదితరులు కలిశారు.

### మంత్రి లోకేష్ లక్ష్యం..

## ఐటీలో మేటిగా ఏపీ!



- ఆ దిశగా వ్యూహాత్మక అడుగులు
- ఆరు నెలలుగా అవిశ్రాంత కృషి
- రాష్ట్రానికి క్యూ కడుతున్న దిగ్గజ ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు
- అత్యుత్తమ ప్రోత్సాహకాలతో పాలసీలకు రూపకల్పన
- ఈ రంగాల్లో 5 ఏళ్లలో 5 లక్షల ఉద్యోగాలు ధ్యేయం
- మంత్రి లోకేష్ చొరవతో ఇతర రంగాల్లోనూ భారీ పెట్టుబడులు

3

## శాపాలై పీడిస్తున్న జగన్ పాపాలు



- విద్యుత్ ఛార్జీలతో జనం నడ్డివిరిచి ఇప్పుడు ధర్నాలా
- ట్రూ అప్ ఛార్జీలకు సిఫార్సు చేసింది జగన్ కాదా
- దమ్ముంటే వైసీపీ నేతలు బహిరంగ చర్చకు రావాలి
- మంత్రి అచ్చెన్నాయుడు సవాల్

4

## జగన్ నిర్వాకం వల్లే విద్యుత్ భారం

- నేడు ధర్నాలకు పిలుపు విడ్డూరం
- జగన్ ఇంటిముందు ధర్నా చేయాలి
- ఐదేళ్ల పాలనలో విద్యుత్ రంగం విధ్వంసం
- మంత్రి గొట్టిపాటి ధ్వజం



4



ప్రముఖ వ్యాపారవేత్త లింగమనేని రమేష్ కుమారుడు శ్రీనిష్ వివాహానికి హాజరైన ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు దంపతులు వధూవరులు శ్రీనిష్, ఐశ్వర్యను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలుపుతున్న చిత్రం

మంత్రి టీజీ భరత్ కుమార్తె వివాహానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం హాజరయ్యారు. వధూవరులు శ్రీఆర్యాపాన్య, వెంకట శ్రీ నరిన్‌ను ఆశీర్వదించి సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు






## విద్యుత్ భారం పాపం జగన్‌రెడ్డిదే

- తాను చేసిన పాపాన్ని కప్పెట్టి ధర్నాకు దిగుతున్నాడు
- విచ్చలవిడిగా ప్రజలపై భారం మోపి విషం చిమ్ముతున్నారు
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య

5

# మాజీ ప్రధాని మన్మోహన్ ఇకలేరు





- ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ కన్నుమూత
- ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు
- 2004-14 మధ్య ప్రధానిగా సేవలు
- తొలి హిందూయేతర ప్రధానిగా రికార్డు
- ఐదు పర్యాయాలు రాజ్యసభకు ఎన్నిక

## రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తీవ్ర విచారం

ఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. తీవ్ర అస్వస్థతకు గురై ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరిన ఆయన చికిత్స పొందుతూ గురువారం రాత్రి తుదిశ్వాస విడిచారు. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. తర్వాత 2004నుంచి 2014వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు. ప్రధాని పీఠాన్ని అధిష్ఠించిన తొలి హిందూయేతర వ్యక్తి మన్మోహన్ సింగ్.

మృదు స్వభావి అయిన మన్మోహన్ సింగ్.. ఉన్నత విద్యావంతుడు, ప్రఖ్యాత ఆర్థికవేత్త. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న దేశాన్ని గట్టెక్కించి అభివృద్ధిపథంలో పరుగులు పెట్టేలా చేసి ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా ప్రసిద్ధిగాంచారు. పార్లమెంటు సభ్యుడిగా దాదాపు 33 ఏళ్ల పాటు కొనసాగారు. ఆరోగ్యం సహకరించని పరిస్థితుల్లోనూ కీలక సమయాల్లో ఓపిగ్గా సభకు వచ్చి అందరిలోనూ స్ఫూర్తి నింపారు. ప్రత్యక్ష రాజకీయాల నుంచి, ప్రజా జీవితం నుంచి నిశ్శబ్దంగానే వైదొలగినప్పటికీ దేశ ఆర్థిక రంగానికి వేసిన బలమైన పునాదులు ఆయనను ఎన్నటికీ గుర్తు చేస్తూనే ఉంటాయి. ఆర్థిక మంత్రిగా కీలక సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుంది. అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావు నేతృత్వంలో ఆర్థిక సంస్కరణలను పట్టాలెక్కించిన మన్మోహన్ సింగ్.. ఆ తర్వాత కాలంలో పదేళ్ల పాటు (2004-2014) ప్రధాన మంత్రి పదవిలో కొనసాగారు. ప్రధానిగా మన్మోహన్ సింగ్ రోజూ 18గంటల పాటు అవిశ్రాంతంగా పనిచేసేవారు. భారత ఆర్థిక వ్యవస్థను అత్యంత శక్తిమంతంగా తీర్చిదిద్దారు. దశాబ్ద పాలనలో చిరస్మరణీయ విజయాలను అందుకున్నారు. 2005లో సమాచార హక్కు చట్టం, ఉపాధిహామీ పథకం వంటివి తీసుకొచ్చారు. ఆయన హయాంలో అత్యధిక జీడీపీ (10.8శాతం) వృద్ధిరేటు నమోదైంది.



1991లో ఆర్థిక శాఖా మంత్రిగా ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలతో భారత చరిత్రలో ముఖ్యుడిగా గుర్తింపు సంపాదించుకున్నారు. అనుభవజ్ఞుడైన భారత ప్రధానిగా ప్రపంచ దేశాల నుంచి మన్మోహన్ ఖ్యాతినందుకున్నారు.

### భరతమాత ముద్దు బిడ్డను కోల్పోయింది: రాష్ట్రపతి ముర్ము

విద్య, పరిపాలనను సమానంగా విస్తరింపజేసిన అరుదైన రాజకీయ నాయకుల్లో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఒకరని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో కీలకపాత్ర పోషించారు. దేశానికి ఆయన చేసిన సేవ, ఆయన రాజకీయం జీవితం, వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆయన మృతి దేశానికి తీరనిలోటు, భరతమాత ముద్దుబిడ్డల్లో ఒకరైన మన్మోహన్‌కు మనస్ఫూర్తిగా నివాళులర్పిస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు సానుభూతి తెలియజేస్తున్నానని రాష్ట్రపతి పేర్కొన్నారు.

### దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చారు: ఉప రాష్ట్రపతి

మన్మోహన్ సింగ్ ఇక లేరన్న విషయం చాలా బాధకు గురిచేసిందని ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధనఖడ్ విచారం వ్యక్తం చేశారు. ఆయన భారత దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మార్చేశారు. ఆర్థిక సంస్కరణల రూప శిల్పిగా పేరు గడించారు. ఎంతో ధైర్యంగా కఠిన నిర్ణయాలతో దేశం ముందుకు సాగేలా చేశారు. దేశ అభివృద్ధికి ఎన్నో ద్వారాలు తెరిచారు.ఉప రాష్ట్రపతిగా ఆయనతో ఎన్నో సంభాషణలు జరిపాను.ఆర్థిక విధానం పట్ల ఆయనకున్న ప్రగాఢ విశ్వాసం,దేశ పురోగతి పట్ల అచంచల నిబద్ధత ఎప్పటికీ గుర్తుండిపోతాయి. భారత దేశం మహోన్నతమైన వ్యక్తిని కోల్పోయిందంటూ ఆయన కుటుంబ సభ్యులకు ఉప రాష్ట్రపతి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

### దేశ అర్థికవ్యవస్థపై చెరగని ముద్ర: ప్రధాని మోదీ

మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. భారతదేశం అత్యంత విశిష్టమైన వ్యక్తుల్లో ఒకరైన మన్మోహన్ సింగ్‌ను కోల్పోయింది. ఎంతో నిరాడంబర వ్యక్తిగా ఉండే ఆయన గౌరవనీయమైన ఆర్థికవేత్తగా ఎదిగారు. ప్రధానిగానే కాకుండా ఆర్థిక మంత్రిగా, అంతకు ముందు ఎన్నో ప్రభుత్వ విభాగాల్లో పనిచేశారు. దేశ ఆర్థికవిధానంపై ఎన్నోఏళ్లుగా బలమైన ముద్రవేశారు. ప్రధానిగా దేశ ప్రజలు జీవితాలు మెరుగు పడేందుకు ఎంతో కృషి చేశారని ప్రధాని కొనియాడారు.

### సీఎం చంద్రబాబు సంతాపం

మాజీ ప్రధాన మంత్రి, ప్రఖ్యాత ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మరణంపట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మేధావి, రాజనీతిజ్ఞుడు డాక్టర్ సింగ్ వినయం, జ్ఞానం, సమగ్రత మూర్తీభవించిన వ్యక్తిగా కొనియాడారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణల నుంచి ప్రధానమంత్రిగా ఆయన నాయకత్వం వరకు దేశానికి అవిశ్రాంతంగా సేవలందించి లక్షలాది మందికి మార్గదర్శకులయ్యారన్నారు. ఆయన మృతి దేశానికి తీరనిలోటంటూ,సింగ్ కుటుంబానికి,ఆత్మీయులకు,అభిమానులకు హృదయపూర్వక సానుభూతిని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

### మంత్రి లోకేష్ సంతాపం

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల ఏపీ మంత్రి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. మన్మోహన్ సింగ్ మృతి దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఆర్థిక నిపుణుడైన మన్మోహన్‌సింగ్ క్లిష్టపరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు.


### వెంకయ్యనాయుడు సంతాపం

మన్మోహన్ సింగ్ మృతిపట్ల మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సంతాపం వ్యక్తంచేశారు. దేశంలో ఆర్థిక సంస్కరణలకు మన్మోహన్ సింగ్ దిశానిర్దేశం చేశారన్నారు.- మన్మోహన్ సింగ్ క్రమశిక్షణ, నిరాడంబరత అందరికీ ఆదర్శం అని కొనియాడారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు.

### నేడు అంత్యక్రియలు

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా శుక్రవారం అన్ని అధికారిక కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఏడు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించింది. ప్రభుత్వ లాంఛనాలతో శుక్రవారం మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు జరుగుతాయి.

## భారతావనికి మన్మోహన్ సేవలు



భారత ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ ఛైర్మన్‌వంటి బాధ్యతలను మన్మోహన్ సింగ్ నిర్వర్తించారు. దేశ ఆర్థిక వ్యూహాన్ని మార్చి, దేశాన్ని గ్లోబల్ మార్కెట్‌లోకి చేర్చడంలో, దేశాన్ని ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడంలో ఆర్థికవేత్తగా దేశానికి మన్మోహన్ సేవలు నిరుపమానం.

1932 సెప్టెంబరు 26న పంజాబ్ (పాకిస్థాన్‌లోని ప్రస్తుత చక్వాల్)లో కోహ్లీ కుటుంబంలో జన్మించారు మన్మోహన్.

1952లో అర్థశాస్త్రంలో బ్యాచిలర్స్ డిగ్రీ, 1954లో పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ డిగ్రీ చేసిన మన్మోహన్, 1957లో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో బ్యాచిలర్స్ పూర్తి చేసి.. 1962లో ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ నుంచి అర్థశాస్త్రంలో డాక్టరేట్ స్వీకరించారు. 1958లో గురుశరణ్ కౌర్‌ని వివాహమాడిన మన్మోహన్‌కు ముగ్గురు కుమార్తెలు. ముగ్గురూ మతాంతర వివాహాలే చేసుకోవడం విశేషం.

1957 నుంచి రెండేళ్లపాటు ఆర్థికశాస్త్రంలో సీనియర్ లెక్చరర్‌గా పనిచేసిన మన్మోహన్, తరువాత రీడర్‌గాను, పంజాబ్ వర్సిటీ ఆర్థికశాస్త్రం విభాగంలో ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 1969నుంచి 1971 వరకూ.. ఢిల్లీ వర్సిటీ ఢిల్లీ స్కూల్ అఫ్ ఎకనామిక్స్ ఇంటర్నేషనల్ ట్రేడ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేసిన మన్మోహన్, 1976లో జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం గౌరవ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 1991లో రాజకీయాల్లోకి వచ్చిన మన్మోహన్ అసోంనుంచి రాజ్యసభ సభ్యుడిగా చట్టసభల్లోకి అడుగుపెట్టారు. అసోంనుంచే ఐదు పర్యాయాలు.. 2019 జూన్ 14 వరకూ రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 2019 ఆగస్టు 20 నుంచి 2024 ఏప్రిల్ 3 వరకు రాజస్థాన్ నుండి రాజ్యసభ సభ్యునిగా పనిచేశారు.

చైతన్యరథం

## మంత్రి లోకేష్ లక్ష్యం..

# ఐటీలో మేటిగా ఏపీ!

- ఆ దిశగా వ్యూహాత్మక అడుగులు
- ఆరు నెలలుగా అవిశ్రాంత కృషి
- రాష్ట్రానికి క్యూ కడుతున్న దిగ్గజ ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు
- అత్యుత్తమ ప్రోత్సాహకాలతో పాలసీలకు రూపకల్పన
- ఈ రంగాల్లో 5 ఏళ్లలో 5 లక్షల ఉద్యోగాలు ధ్యేయం
- మంత్రి లోకేష్ చొరవతో ఇతర రంగాల్లోనూ భారీ పెట్టుబడులు



అమరావతి (చైతన్యరథం): గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం, ప్రగతిశీల ఆలోచనలతో ప్రస్తుతం ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా ఆ రెండు రంగాలను పరుగులు తీయిస్తున్నారు యువనేత నారా లోకేష్. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలతోపాటు ఉపాధి కల్పన సబ్ కమిటీ చైర్మన్‌గా రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు రప్పించేందుకు మంత్రి లోకేష్ అవిశ్రాంతంగా కృషిచేస్తున్నారు. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా డీప్ టెక్‌ను అభివృద్ధి చేసి తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఇన్నొవేషన్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఇటీవల ఫిజిక్స్ వాలాతో ఎంఓయు కుదుర్చుకున్నారు. గత ఆరునెలలలుగా మంత్రి లోకేష్ చేసిన కృషి ఫలితంగా గూగుల్ క్లౌడ్, టీసీఎస్ వంటి దిగ్గజ కంపెనీలు రాష్ట్రంలో యూనిట్లను స్థాపించేందుకు ముందుకు వచ్చాయి. ఇప్పటికే 5వేలమందికి ఉపాధి కల్పిస్తున్న హెచ్‌సీఎల్... మరో 15వేల ఉద్యోగాలు కల్పించేలా సంస్థను విస్తరించడానికి ముందుకు వచ్చింది. మంత్రి లోకేష్‌తో చర్చల అనంతరం ఫాక్స్ కాన్ సిటీ ఏర్పాటుకు ఆ సంస్థ ప్రణాళికలు రూపొందిస్తోంది. పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా అక్టోబర్ 25 నుంచి వారంరోజుల పాటు మంత్రి లోకేష్ అమెరికాలో పర్యటించారు. సిలికాన్ వ్యాలీ, సీటెల్, న్యూయార్క్‌తో సహా అమెరికలోని ప్రధాన నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. ఏపీలో పెట్టుబడి అవకాశాలపై ప్రపంచస్థాయి టెక్నాలజీ సంస్థల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చలు జరిపారు. టెస్లా, గూగుల్, యాపిల్, అడోబ్, మైక్రోసాఫ్ట్, ఫాల్కాన్ ఎక్స్, సేల్స్ ఫోర్స్, జడ్ స్కాలర్ వంటి 100 ప్రముఖ కంపెనీల ప్రతినిధులను కలిసి రాష్ట్రంలో ఆయా సంస్థల ఏర్పాటుకు గల అనుకూలతలను వివరించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5ఏళ్లలో 5లక్షలు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు.

### ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ పాలసీలు

గత ఐదేళ్లుగా రాష్ట్రంలో ఉనికి కోల్పోయిన ఐటీ రంగానికి జవసత్వాలు నింపే దిశగా మంత్రి లోకేష్ చర్యలు చేపట్టారు. ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన ఐటీ, ఎలక్ట్రానిక్స్ పాలసీలను ప్రకటించారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యుత్తమ ప్రోత్సాహకాలతో 2024-29 సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ తయారీ విధానం, ఆంధ్రప్రదేశ్ సెమీకండక్టర్ అండ్ డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ డేటా సెంటర్ పాలసీలను ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా సింపుల్ గవర్నమెంట్ - ఎఫెక్టివ్ గవర్నెన్స్ కోసం విధానాల రూపకల్పన చేశారు. ప్రజలు తమ దైనందిన జీవితంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగే పనిలేకుండా యావత్ పరిపాలన వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇందుకోసం గవర్నమెంట్ టు సిటిజన్ (జీ టూ సీ) సేవలను మెరుగుపరచడానికి గూగుల్‌తో ఎంఓయూ కుదుర్చుకున్నారు. దేశరాజధాని ఢిల్లీలో చీఫ్ ఎక్స్‌పీరియన్స్ ఆఫీసర్లు (జిఓ), ప్రధాన ఎలక్ట్రానిక్స్ కంపెనీల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో ఉన్నత స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి, రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రోత్సాహకాలతో కూడిన సులభతర విధానాలను వివరించారు. శాంసంగ్, ఫాక్స్‌కాన్, డిక్సన్ టెక్నాలజీస్, హావెల్స్ వంటి ప్రముఖ కంపెనీల ఎగ్జిక్యూటివ్‌లతో జరిపిన చర్చలు చాలావరకు ఫలవంతమయ్యాయి. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో ఈ ఏడాది అక్టోబరు 15 నుండి 19 వరకు జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ)- 2024 సందర్భంగా జరిగిన ఐటీ మంత్రుల సమావేశంలో రాష్ట్రంలో అమలుచేస్తున్న ఉత్తమ విధానాలను విశదీకరించారు.

### మంత్రి లోకేష్ చొరవతో పెట్టుబడుల వెల్లువ

కేవలం ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ పరిశ్రమలపైనే గాకుండా ఇతర భారీ పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించేందుకు మంత్రి లోకేష్ చేసిన ప్రయత్నాలు విజయవంతమయ్యాయి. మంత్రి లోకేష్ చొరవతో రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో 40వేల కోట్ల పెట్టుబడులకు టాటా గ్రూప్ సిద్ధమైంది. రాష్ట్రంలో రూ.65 వేల కోట్లతో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ యూనిట్ల స్థాపనకు రిలయన్స్ ఎనర్జీ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. ఆదిత్య మిట్టల్‌తో మంత్రి లోకేష్ జరిపిన వీడియోకాల్ చర్చలు ఫలించి, రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో రెండు దశలుగా రూ.1,40,000 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆర్సెలర్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్ జాయింట్ వెంచర్ ముందుకు వచ్చింది. వచ్చే ఏడాది జనవరిలో రాష్ట్రంలో పర్యటించనున్న ప్రధాని నరేంద్రమోదీ అనకాపల్లి వద్ద ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేయనున్నారు. ముంబయిలో మంత్రి లోకేష్ జరిపిన చర్చల ఫలితంగా వేదాంత అనుబంధ సంస్థ అయిన సెరెంటికీ గోల్డ్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసింది. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రూ.60 వేల కోట్లతో 10వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులను స్థాపించేందుకు ఆ సంస్థ రంగం సిద్ధం చేసుకుంటోంది. ఐదేళ్ల తర్వాత విశాఖలో తొలిసారిగా ఏపీ ఐటీ అసోసియేషన్ ప్రతినిధులతో ముఖాముఖి సమావేశమైన మంత్రి లోకేష్ ఐటీ రంగ సమస్యలను తెలుసుకుని, సత్వర పరిష్కారానికి ఆదేశాలు జారీచేశారు. రాష్ట్రానికి కొత్తగా వచ్చే ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు సులభంగా అనుమతులు, ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డును పునరుద్దరించారు.



### కమ్యూనికేషన్ మెరుగుదలకు చర్యలు

రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో సైతం కమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు మంత్రి లోకేష్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ (యూఎస్ఓఎఫ్) కింద చేపట్టిన 3 ప్రాజెక్టుల కోసం మొబైల్ టవర్లు, రైట్ ఆఫ్ వే (RoW) కోసం భూమి కేటాయించి, అనుమతులు మంజూరు చేశారు. గిరిజన, గిరిజనేతర మారుమూల ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్ బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, పరిష్కారానికి కృషిచేస్తున్నారు. రాష్ట్రంలో ఈ-గవర్నెన్స్ అమలులో భాగంగా జీఓల జారీ రిజిస్టర్ (goir.ap.gov.in) పోర్టల్ ను పునరుద్ధరించారు. ఈ-క్యాబినెట్ ప్రాజెక్ట్‌ని విజయవంతంగా అమలు చేస్తున్నారు. ఏపీ ఈ-ఆఫీస్ 6.0 వర్షన్‌ను 7.0కి అప్‌గ్రేడ్ చేశారు. కోర్ డ్యాష్‌బోర్డ్, స్కిల్ సెన్సస్, డేటా లేక్ వంటి వాటికి అవసరమైన ఐటీ వనరులను ఏపీ స్టేట్ డేటా సెంటర్ (ఏపీఎస్‌డీసీ)లో అందుబాటులోకి తెచ్చారు. ఐటీకి సంబంధించి అన్ని విభాగాలను ఒకే గొడుగు కిందకు తెచ్చి, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఏపీ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ ఏజెన్సీ (ఏపీఈఐటీఏ)ని ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఏపీఈడీబీ)లో విలీనం చేసేందుకు విధివిధానాలు ఖరారు చేశారు. ఏపీ ఐటీ అకాడమీని సైతం ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ)లో విలీనానికి ఏర్పాట్లు చేశారు. శాప్‌నెట్ (ఎస్ఏపీఎన్ఈటీ)ను ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి (ఏపీఎస్‌సీహెచ్ఈ)లో కలిపేందుకు చర్యలు చేపట్టారు. పౌరులకు సంబంధించిన 134న రకాల సర్టిఫికెట్లను వాట్సాప్ ద్వారా అందించేలా మెటాతో కీలక ఒప్పందం చేసుకున్నారు. మంత్రి లోకేష్ చొరవ, పట్టుదల, ప్రగతిశీల ఆలోచనలతో ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ రంగాల్లో ఏడాదిలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకోనున్నాయి.

## విద్యుత్ భారం
# జగన్‌రెడ్డి పాపమే

- నేడు ధర్నాలకు పిలుపు విడ్డూరం
- జగన్ ఇంటిముందు ధర్నా చేయాలి
- ఐదేళ్ల పాలనలో విద్యుత్ రంగం విధ్వంసం
- మంత్రి గొట్టిపాటి ధ్వజం



అమరావతి (చైతన్యరథం): వైసీపీ హయాంలో విద్యుత్ ఛార్జీల పెంపునకు సిఫార్సు చేసిన జగన్ రెడ్డి.. నేడు అవే ఛార్జీలపై ధర్నాలకు పిలుపు ఇవ్వటం విడ్డూరంగా ఉందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా వాళ్లే ధర్నాలకు పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందని, ప్రపంచంలో ఈ తరహా వింత పోకడ ఎక్కడా చూసి ఉండమని ఎద్దేవా చేశారు. వైసీపీ వాళ్లు ధర్నా చేయాలనుకుంటే జగన్ ఇంటి ముందు చేయాలని.. కలెక్టరేట్ల వద్ద కాదన్నారు. ప్రజలపై విద్యుత్ భారం మోపాలని విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ (ఈఆర్సీ)కు సిఫార్సు చేసింది జగన్ కాదా? గతంలో టీడీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మారిస్తే, జగన్‌రెడ్డి వచ్చాక విద్యుత్ రంగ వ్యవస్థలను ఎలా నాశనం చేశారో అందరికీ తెలుసు. అనుయాయులకు దోచి పెట్టేందుకు అధిక ధరలతో విద్యుత్ కొనుగోళ్లు చేశారు. రాష్ట్రాన్ని రివర్స్ పాలనతో అట్టడుగు స్థాయికి తీసుకెళ్లారు. జగన్ చేసిన పాపాల ఫలితాన్ని నేడు రాష్ట్ర ప్రజలు భరించాల్సి వస్తోంది. ఐదేళ్ల పాలనలో అడ్డగోలుగా విద్యుత్ ఛార్జీలను పెంచిన జగన్ రెడ్డి నేడు మొసలికన్నీరు కారుస్తున్నారు. విధ్వంసకర పాలనతో విద్యుత్ సంస్థలపై వేల కోట్ల రూపాయల భారం మోపిన జగన్ రెడ్డికి నేడు ధర్నాలకు పిలుపు ఇచ్చే అర్హత లేదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

# శాపాలై పీడిస్తున్న జగన్ పాపాలు

- విద్యుత్ ఛార్జీలతో జనం నడ్డివిరిచి ఇప్పుడు ధర్నాలా
- ట్రూ అప్ ఛార్జీలకు సిఫార్సు చేసింది జగన్ కాదా
- దమ్ముంటే వైసీపీ నేతలు బహిరంగ చర్చకు రావాలి
- మంత్రి అచ్చెన్నాయుడు సవాల్



అమరావతి (చైతన్యరథం): విద్యుత్ రంగంలో గత ఐదేళ్లలో జగన్ చేసిన పాపాలు నేడు శాపాలుగా మారాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో చేతివాటంతో విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేసి ఇప్పుడు విద్యుత్ ఛార్జీల సర్దుబాటుకు, తద్వారా ఛార్జీల పెరుగుదలకు జగనే కారణమయ్యాడని మంత్రి అచ్చెన్నాయుడు గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. విద్యుత్ వినియోగదారులపై ఇప్పుడు పడిన ట్రూఅప్ ఛార్జీలకు కర్త, కర్మ, క్రియ మొత్తం జగన్మోహన్ రెడ్డే. ఏలినాటి శని ఏడు సంవత్సరాలు.. అన్న విధంగా ఐదేళ్ల జగన్ పాపాలు నేటికీ ప్రజలు అనుభవిస్తూ, ట్రూఅప్ ఛార్జీల రూపంలో భరించాల్సి వస్తోంది. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా అధికారం వెలగబెట్టిన జగన్ రెడ్డి.. ఎడాపెడా విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపి ఇప్పుడు ధర్నాలు, ర్యాలీలు చేయడం సిగ్గుచేటు. ఐదేళ్ళపాటు అవినీతి సంపాదనకు అలవాటుపడ్డ జగన్ రెడ్డి అధికారం లేకుండా ఐదు నెలలు కూడా ఉండలేకపోతున్నాడు. అధికారం కోల్పోయామన్న అక్కసుతోనే వైసీపీ క్యాడర్‌తో నిరసన కార్యక్రమాలు చేయిస్తున్నారు. విద్యుత్ ఛార్జీల పెరుగుదలకు జగన్ రెడ్డి అవినీతి, కక్షసాధింపే కారణం. జెన్ కో విద్యుత్ ప్లాంట్ల ద్వారా యూనిట్ 5 రూపాయలకే విద్యుత్ వస్తుంటే... అక్కడ కొనుగోలు చేయకుండా కమీషన్ల కోసం కక్కుర్తిపడి బహిరంగ మార్కెట్‌లో యూనిట్‌ను రూ. 8 నుంచి రూ. 14 వరకు కొనుగోలు చేసింది వైసీపీ ప్రభుత్వం కాదా? 2022-24 మధ్య కాలంలో రెండేళ్ల విద్యుత్ ఛార్జీలను పెంచాలని ఆమోదించి ఈఆర్సీకి సిఫార్సు చేసింది జగన్ కాదా? జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 6 నెలలకొకసారి చెప్పున 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపారు. ఒకేసారి 15 శాతం విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత జగన్‌దే. వైసీపీ నేతలు కలెక్టరేట్ల ముందు ధర్నా చేయడం కాదు.. దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి. ఈ విద్యుత్ ఛార్జీలు ఎవరు పెంచారో ప్రజల సమక్షంలోనే చర్చిద్దాం. గత ఐదేళ్లు జగన్ ఇలాంటి డ్రామాలు ఆడినందునే వైసీపీని ప్రజలు 11 మంది సభ్యుల క్రికెట్ టీమ్‌గా మార్చారు. ఇలాంటి కనికట్టు మాయలు జగన్ మానుకోకపోతే ఈ సారి జగన్ ఆటకట్టించి ప్రజలు సున్నాకు పరిమితం చేస్తారు. 2029 నాటికి వైసీపీకి పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా దొరకరు. ఆ తరువాత జగన్ తాడేపల్లి కొంపలో ఒంటరిగా కూర్చొని చెస్ ఆడుకోవాల్సిందేనని మంత్రి అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు.

## మైనారిటీ సంస్థల నిర్మాణాలకు
# రూ.26.13 కోట్లు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు
- మైనార్టీలను దగా చేసిన గత ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వంలో మైనారిటీల సంక్షేమానికి బృహత్తర ప్రణాళిక అమలు
- మంత్రి ఫరూక్ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమ్ (పీఎంజేవీకే) నిధులను సద్వినియోగం పరుచుకుని మైనారిటీ సంస్థల నిర్మాణాల కోసం తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 26.13 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసినట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. ఈ మేరకు నిధుల మంజూరు విషయంపై గురువారం మంత్రి ఫరూక్ ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పీఎంజెవీకే పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి జన వికాస్ పథకం కింద రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం వివిధ నిర్మాణాలకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. మైనారిటీల విద్యాభివృద్ధి కోసం బాల, బాలికలకు జూనియర్ కళాశాలల ఏర్పాటు, సంక్షేమ హాస్టళ్లు, కమ్యూనిటీ హాల్స్, తదితర నిర్మాణాలను చేపడతామని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో మైనార్టీలు దగాకు గురయ్యారని, ఏ ఒక్క సంక్షేమ పథకానికి కూడా మైనార్టీలు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేసిన పీఎంజేవీకే పథకానికి కూడా రాష్ట్ర వాటా కింద గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. పైగా కేంద్రం నిధులు కూడా దారి మళ్లించడంతో మైనార్టీలకు చెందిన సంస్థల నిర్మాణాలు త్రిశంకు స్వర్గంలో నిలిచిపోయాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన రీతిలో వివిధ సంక్షేమ పథకాలను చేపడుతోంది. పీఎంజెవీకే నిధులతో చేపట్టే నిర్మాణాలతో మైనార్టీల కోసం ప్రత్యేకంగా విద్యాసంస్థలు నెలకొల్పితే వేలాది మంది మైనార్టీ విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుంది. కేంద్ర నిధులను పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధమైన చర్యలను తీసుకుంటోంది. ఇందులో భాగంగానే పీఎంజెవీకే పథకానికి తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 26.13 కోట్లను విడుదల చేస్తూ ఈ నెల 24వ తేదీన ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి ఫరూక్ తెలిపారు.

# రూ.25 కోట్ల విలువైన భూ కబ్జాకు యత్నం

- ప్రజావినతులలో బాధితుడి ఫిర్యాదు
- చిట్టీల పేరుతో రూ.6 లక్షలకు టోకరా
- భూ ఆక్రమణలు, ఇతర సమస్యలపై విజ్ఞప్తులు
- అర్జీలు స్వీకరించినరెడ్డి సుబ్రహ్మణ్యం, మర్రెడ్డి



మంగళగిరి(చైతన్యరథం): కబ్జాదారులు రూ.25 కోట్ల విలువైన తమ భూమిని ఆక్రమించుకుని నిర్మాణాలు చేప డుతున్నారని.. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని కర్నూలుకు చెందిన వహీదా ఖాటూన్ టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతు ల కార్యక్రమంలో ఫిర్యాదుచేశారు. తమ భూమిలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొల గించేలా చర్యలు తీసుకుని తమ భూమిని తమకు దక్కేలా చూడాలని విన్నవించింది. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్ర హ్మణ్యం, ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, టీడీపీ తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు అక్కల రిష్యంత్ అర్జీలు స్వీకరించారు.

– కంచేటి విశ్వేశ్వరయ్య అనే వ్యక్తి చిట్టీల పేరుతో తన వద్ద రూ.6 లక్షలు తీసుకుని డబ్బులు తిరిగి ఇవ్వడంలేదని కృష్ణా జిల్లా పోరంకి గ్రామానికి చెందిన నందిపాటి వరమ్మ లబోదిబోమంది. అతనిపై చర్యలు తీసుకుని తనకు డబ్బులు ఇప్పించాలని వేడుకుంది.

– పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కాకాని గ్రామానికి చెందిన గోనుగుంట్ల పూర్ణచంద్రరావు సమస్యను వివరిస్తూ తన పేరున ఉన్న భూమిని సర్వే చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసి తనకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరాడు. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా పట్టించుకోవడం లేదని, సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

– అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లికి చెందిన బండి ఈశ్వర్ సమస్యను వివరిస్తూ సుండిపల్లి టౌన్ నుంచి ఎగువ మాలపల్లి వరకు ఉన్న రహదారి అధ్వానంగా ఉందని, ఆ రహదారిని సరిచేసి ప్రయాణికుల ఇబ్బందిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశాడు.

– తమ వీధిలో సైడ్ కాలువ సిమెంట్ రోడ్డు లేకపోవడంతో వర్షం పడితే వీధి మొత్తం చెరువును తలపిస్తుందని తిరుపతి జిల్లా సూళ్లూరుపేటకు చెందిన బందారు ఆంజనేయులు తెలిపాడు. సిమెంట్ రోడ్డు నిర్మించి సైడ్ కాలువ ఏర్పాటు చేయాలని విన్నవించాడు.

– తమకు గుంటూరులోని సంజీవ నగర్ 3వ లైన్‌లో రేకుల ఇల్లు ఖాళీ స్థలం ఉండగా దానిని పూనూరు నాగేశ్వరరావు, కుమారి కబ్జా చేశారని గుంటూరు జిల్లా తెనాలి మండలం అంగళకుదురులో నివాసం ఉంటున్న కొలకలూరి రమాదేవి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించి తన ఇంటిని, స్థలాన్ని కబ్జా నుంచి విడిపించాలని మొర పెట్టుకున్నారు.





# విద్యుత్ భారాల పాపం జగన్‌రెడ్డిదే

- తాను చేసిన పాపాన్ని కప్పెట్టి ధర్నాకు దిగుతున్నాడు
- విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు
- విచారణ తర్వాత మొత్తం బండారం బయటపడుతుంది
- విచ్చలవిడిగా ప్రజలపై భారం మోపి విషం చిమ్ముతున్నారు
- విద్యుత్ భారాలపై దమ్ముంటే జగన్‌రెడ్డి చర్చకు రావాలి
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య సవాల్



మంగళగిరి(చైతన్యరథం): విద్యుత్ భారాలపై వైసీపీ నేతలకు దమ్ముంటే చర్చకు రావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య సవాల్ విసిరారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలన అంతా అవినీతిమయం, ఆయన మాట్లాడే ప్రతి మాట అబద్ధాల మూటేనని మండి పడ్డారు. జగన్ అవినీతి వల్ల ప్రజలపై పడిన విద్యుత్ భారం రూ.1.29 లక్షల కోట్లు. విద్యుత్ చార్జీల పెంపు పాపం జగన్‌రెడ్డిదే.. దీనిపై చర్చకు వచ్చే ధైర్యం జగన్‌రెడ్డికి ఉందా? అని సవాల్ విసిరారు.

ఆయన ఎవరి మీద ధర్నా చేస్తారు? నాడు తాను చేసిన అవినీతి పరిపాలన మీద ధర్నా చేస్తాడా? తన చేతగాని పాలన వల్ల వినియోగదారులపై పడిన విద్యుత్ చార్జీల భారం రూ.32,166 కోట్లు, విద్యుత్ సంస్థలపై పెరిగిన అప్పులు రూ.49,596 కోట్లు, వీటీపీఎస్, కృష్ణపట్నం థర్మల్ ప్లాంట్ల ఏర్పాటులో జాప్యంతో ప్రజలపై పడిన భారం రూ.12,818 కోట్లు, పోలవరం హైడ్రో ఎల క్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణం జాప్యం తో ప్రజలపై పడిన భారం రూ.4,737 కోట్లు, స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లతో కలిగిన నష్టం రూ.2,691 కోట్లు, ఏడాదికి 7000 మెగావాట్ల సోలార్ పవర్ కొనుగోళ్లతో(సెకి) వచ్చే నష్టం రూ.3,850 కోట్లు, దీనిలో రూ.1700కోట్లు జగన్ రెడ్డి కొట్టేశారని అమెరికా కోర్టులో కేసు ఉంది. విద్యుత్ రంగంలో చేసిన అప్పులపై పడిన వడ్డీ భారం రూ.10,892 కోట్లు.. ఈ భారాలన్నీ మీ నిర్వాకం వల్ల కాదా జగన్‌రెడ్డి? మీ అసమర్థ పాలనలో ఏపీ డీస్కం లు, ఏపీఎస్‌పీడీసీఎల్ నిర్వహణ వైఫల్యాలతో వచ్చిన నష్టం రూ.9,618 కోట్లు. మీ అవినీతి కోసం ఇక్కడ జెన్‌కో ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గించడం వాస్తవం కాదా? దానివల్ల కలిగిన నష్టం రూ.3,135 కోట్లు. విజయసాయిరెడ్డికి చెందిన నాసిరకం బొగ్గు కొనుగోళ్ల వల్లే జెన్‌కో ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిందనేది నిజం కాదా? అని ప్రశ్నించారు.

మొత్తంగా మీ అవినీతి నిర్వాకంతో కలిగిన రూ.1,29, 503 కోట్ల నష్టంతోనే నేడు ప్రజ లపై ఆ విద్యుత్ భారాలు పడ్డాయి. చేయాల్సిం దంతా చేసి నేడు అమాయకపు సుద్దపూసలా ధర్నా అంటే జనాలు ఛీకొట్టక తప్పదు. విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోంది.. మీ బండారం త్వరలోనే బయట పడుతుందని స్పష్టం చేశారు.

### ఒక్క విద్యుత్ ప్లాంట్ అయినా ప్రారంభించారా?

జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ఏదైనా ఒక్క కొత్త విద్యుత్ ప్లాంట్ అయినా ప్రారంభిం చారా? విద్యుత్ వెలుగులకు ఆధ్యుడు చంద్రబాబు. 1995-2024 చంద్రబాబు పాలనలో 5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని చంద్రబాబు పెంచారు. 2014-2019 రాష్ట్ర విభజన తరువాత పెంచిన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 9,463 మెగావాట్లు. రాష్ట్రంలో మొత్తం 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిలో చంద్రబాబు తెచ్చిన విద్యుత్ ఉత్పత్తే 15వేల మెగావాట్లు. రాష్ట్ర వ్యాప్తంగా 21లక్షల వీధి దీపాలను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుది. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క వీధి దీపమైన పెట్టారా? దీనిపై బహిరంగ చర్చకు వస్తారా? 1998లో ఏపీలో విద్యుత్ సంస్కరణల చట్టం తీసుకు వచ్చిందే చంద్రబాబు. 2019లో కూడా మేము అధికారంలో ఉండి ఉంటే నేడు ఈ విద్యుత్ చార్జీల బాధుడు ఉండేది కాదు. మీ పాపాన్ని నాడు ఆ ఏసు ప్రభువు శిలువ మోసినట్లు నేడు చంద్రబాబు మోస్తున్నాడు. ఐదేళ్లలో మీరు తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను దోచుకున్నారు. నాడు మీరు మార్కెట్‌లో విచ్చలవి డిగా విద్యుత్ కొనుగోళ్లు చేయడంతో 2022-23లో రూ.6,072 కోట్లు, 2023-24లో రూ.9,412 కోట్లు ప్రజలపై భారం మోపారు. ఇప్పుడు ఈ భారం మీ పాపం కాదని చెప్పే ధైర్యం మీకు ఉందా? మాజీ మంత్రి రోజా జగన్‌రెడ్డిని బిజినెస్ మ్యాన్, ఫ్యామిలీ మ్యాన్‌గా సక్సెస్ అయ్యారు అంటున్నారు.. అవును మంచి బిజినెస్ చేసి రూ.43 వేల కోట్ల ప్రజాధనం కొట్టేశారని సీబీఐ కూడా చెప్పింది. తల్లి, చెల్లి, బాబాయి కూతురు, బాబాయి, బామ్మర్దులను కాదన్న ఈయన ఏ విధంగా ఫ్యామిలీ మెన్? ఫ్యామిలీ అంటే జగన్‌రెడ్డి, ఆయన భార్య భారతీరెడ్డిగారేనా? అని ప్రశ్నించారు. ఫ్యామిలీ అంటే చంద్రబాబు ఫ్యామిలా ఉండాలి. వైసీపీ నేతలు అబద్ధాలతో ప్రజలను ఏమార్చాలనుకుంటే చివరకు గెలిచేది నిజమే అని తెలుసుకోవాలని హితవుపలికారు.

# బీసీలకు వజ్రాయుధం విజన్ డాక్యుమెంట్

- సమగ్ర అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు
- అన్నింటా ముందుండాలన్నదే చంద్రబాబు లక్ష్యం
- పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నదే ఉద్దేశం
- జగన్ అండ్ కో రాష్ట్రాన్ని దోచుకుతిన్నారు
- బీసీలకు వారి వల్ల ఒరిగిందేమీ లేదు
- గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి



మంగళగిరి(చైతన్యరథం): పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి తెలిపారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖ రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు విడుదల చేసిన విజన్ 2047 డాక్యుమెంట్‌లో బీసీల సమగ్ర అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ఉన్నాయి. బీసీలు అభివృద్ధి దిశగా బాటలు వేసేందుకు ఒక వినూత్న రీతిలో డాక్యుమెంట్‌ను తయా రు చేయడం జరిగిందని తెలిపారు. జగన్ దీనిని స్వాగతించకపోగా అవమానక రంగా మాట్లాడటం సరికాదన్నారు. విజన్ 2047 డాక్యుమెంట్‌ను బీసీలు ఆర్థికంగా, రాజకీ యంగా, విద్యాపరంగా, సామాజికపరంగా అన్ని రంగాల్లో ముందుండే విధంగా రూపొందించారు. ఇది జగన్‌కు ఇష్టంలేదు..ఆయనలో ఇంకా పెత్తందారీ పోకడలు పోలేదు. చంద్రబాబు ప్రవేశపెట్టే పూర్ టు రిచ్ విధానానికి జగన్ అనుకూలురో, వ్యతి రేకులో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీసీల రక్షణ చట్టం గురించి కూడా విజన్ 2047 డాక్యుమెంట్‌లో పొందుపరచబడింది. భవిష్యత్తులో బీసీలకు ఇదొక వజ్రాయుధంగా ఉపయోగపడుతుంది.

న్యాయపరంగా, సాంకేతిక పరంగా అన్ని అంశాలను కూలం కుశంగా చర్చించి ఈ రక్షణా చట్టాన్ని తయారు చేస్తున్నారు. దీన్ని ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు పరితపిస్తున్నారు. బీసీ ఫెడరేషన్, బీసీ సమాజం, సంఘాల బలోపేతం కోసం రోడ్ మ్యాప్ కూడా తయారు చేయడం జరిగింది. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఇంటి ఎదురుగా ఉన్న బీసీల గృహాలను కూలదోయించి రోడ్డు వేసుకున్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రూ.4,500 కోట్లు ఖర్చు చేసి 3000 కిలోమీ టర్లు సిమెంటు రోడ్లు నిర్మించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఎంతో మేలు కల్పించారు. 2047 డాక్యుమెంట్ ద్వారా బడుగు, బలహీన వర్గాలకు ఆహార, ఆరోగ్య భద్రత, ఉపాధి, విద్యా భద్రత కల్పించనున్నారు. ఈ విధానంపై జగన్ అభిప్రాయం తెల పాలని ప్రశ్నించారు. జగన్ కనీస జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

### జగన్ అండ్ కో దోచుకుతిన్నారు

ప్రతి ఒక ఇంటిలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యమని వివరించారు. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, శరత్ చంద్రారెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి కుటుంబాలను మాత్రమే జగన్ పారిశ్రామిక వేత్తలుగా తయారు చేశారని.. వారంతో రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని ధ్వజమెత్తారు. మద్యాన్ని వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డిలకు అప్పగించారు. సొమ్ము మీకు, కష్టాలు పేద ప్రజలకు దక్కాయి. జగన్ హయాంలో కల్తీ మద్యం తాగి అనేక మంది చనిపోయా రు. 25 లక్షల మంది కిడ్నీ, లివర్ వ్యాధి, పక్షవాతంతో ఇబ్బంది పడ్డారు. జగన్ వైసీపీ నాయకుల కుటుంబాలలోని వ్యక్తులను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తే చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలలోని ప్రజలను గుర్తించి 2047 విజన్ ద్వారా ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనుకుంటున్నారు. చంద్రబాబు మద్యం పాలసీ నచ్చి అనేకమంది స్వచ్ఛందంగా వచ్చి మద్యం షాపులు పాడుకున్నారు. రాష్ట్రంలో గౌడ కులస్థులకు మద్యం షాపుల్లో భాగస్వామ్యం కల్పించారు. వారికి కూడా కోటా కేటాయించి వారిని కూడా ముందుకు తీసుకెళుతున్నారు. జగన్ పాలనలో విదేశీ విద్య లేదు..ఉన్నత విద్యా శిక్షణ లేదు.. బీసీ భవనాలు లేవు.. మొత్తం రద్దు చేసేశారు. చంద్రబాబు వచ్చిన ఆరు నెలల్లోనే బీసీలకు రూ.39,700 కోట్లు బడ్జెట్ నిధులు మం జూరు చేశారు. రూ.1973 కోట్లు రుణాలకు కేటాయించి అందులో రూ.1850 కోట్లు సబ్సిడీ కూడా ఇవ్వడం జరిగింది. బీసీ స్టడీ సర్కిళ్లు పునరుద్ధరిస్తున్నాం. మెగా డీఎస్సీకి తొలి సంతకం చేయడం జరిగింది. 6 వేల మంది పిల్లలకు కోచింగ్ ఇస్తున్నాం. 100 మందిని ఐఏఎస్ కోచింగ్‌కు ఎంపిక చేసి ఉచిత శిక్షణ కోసం కోచింగ్ సెంటర్లు పెట్టి కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రతి జిల్లాకొక బీసీ భవన్ పెడితే వాటిని జగన్ వచ్చి ఆపేశా రు..నేడు వాటిని పునరుద్ధరిస్తున్నాం. ఉపాధి హామీ చట్టానికి బీసీ నిధులు అనుసం ధానం చేసి రాబోయే రోజుల్లో పెద్దఎత్తున బీసీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేయనున్నట్లు చంద్రబాబు నిర్ణయించారు. బీసీలకు కూటమి పాలన స్వర్ణయుగం కాబోతుందని స్పష్టం చేశారు.

## ఐఏఆర్ఐ డైరెక్టర్‌గా తెలుగు వ్యక్తి శ్రీనివాసరావు

- శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐఏఆర్ఐ) డైరెక్టర్‌గా నియమితులలైన తెలుగు వ్యక్తి చెరుకుమల్లి శ్రీనివాసరావుకు రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శు భాకాంక్షలు తెలియజేశారు. ఐఏఆర్ఐ డైరెక్టర్‌గా శ్రీనివాసరావు నియమితులవడం తెలుగు ప్రజలకే గర్వకారణమన్నారు. రాష్ట్ర వ్యవసాయ రంగం సర్వతోముఖాభివృద్ధిలో శ్రీనివాసరావు కీలక పాత్ర పోషించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు.

ఐఏఆర్ఐ డైరెక్టర్‌గా ఎంపికైన తొలి తెలుగు వ్యక్తి శ్రీనివాసరావు కావడం గమనార్హం. శ్రీనివాసరావు 1965 అక్టోబరు 4న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా అనిగండ్లపాడులో జన్మించారు. 1975-80 వరకు అనిగండ్లపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసించారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో అగ్రికల్చరల్ బీఎస్సీ పట్టా అందుకున్నారు. ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్లో ఎంఎస్సీ, పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఇజ్రాయెల్‌లోని టెల్-అవివ్ విశ్వవిద్యాలయంలో పోస్ట్-డాక్టోరల్ చేసిన శ్రీనివాసరావు.. భారత్‌లోని పలు పరిశోధన సంస్థల్లో వివిధ హోదాల్లో పనిచేశారు.

# విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత వైసీపీదే




గోపాలపట్నం (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలోనే విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఎద్దేవా చేశారు. గురువారం గోపాలపట్నంలోని పశ్చిమ టీడీపీ ప్రధానకార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ వైసీపీ విద్యుత్ ఛార్జీలను పెంచి మళ్లీ వాళ్లే దర్నాలు చేయడం హస్యాస్పదంగా ఉందన్నారు. 2022లో విద్యుత్ క్రమబద్ధీకరణ పేరిట ఛార్జీలు పెంచుకుంటూ పోయారని, జగన్ అసమర్థత, అవినీతి వల్ల రూ. లక్షల కోట్ల రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపారని ఆరోపించారు. వివిధ సంస్కరణ చేపట్టిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆవేదనవ్యక్తం చేశారు మునుపెన్నడూ తెదేపా హయాంలో చంద్రబాబునాయుడు విద్యుత్ ఛార్జీలను పెంచలేదని తెలిపారు. మాజీముఖ్యమంత్రి అసెంబ్లీకి హాజరుకాకుండా ప్రజాసంక్షేమాన్ని విస్మరిస్తున్నారని అన్నారు. పెద్ద సినిమాల బెటిఫిటో విషయంపై చంద్రబాబునాయుడు విశ్లేషిస్తున్నారని, విశాఖపట్నానికి సినీపరిమశ్ర రావాలని అభిప్రాయాన్ని తెలియజేశారు.

# సిక్కోలుని వీడని వర్షాలు... ఆందోళనలో రైతాంగం



శ్రీకాకుళం (చైతన్యరథం): వరుసగా ఏర్పడుతున్న తుఫాన్లు, అల్పపీడనలు, వాయుగుండాలు జిల్లా రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్నాయి. మునుపెన్నడూ లేని విధంగా ఒకే నెలలో ఒక భారీ తుఫాన్‌తో పాటు మూడు అల్పపీడనాలు ఏర్పడడంతో రైతులకు అపార నష్టం వాటిల్లింది. అల్పపీడన కారణంగా గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కళ్లాలు, పొలాల్లో ఉన్న వరి కుప్పలను కాపాడుకోలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. పొలాల్లో దిబ్బలుగా వేసి ఉన్న వరి పనలు మొలకెత్తే అవకాశం ఉండడంతో ఆందోళన చెందుతున్నారు. అపరాల పంటలైన పెసర, మినుమ అలాగే మొక్కజొన్న పంట కూడా వర్షాలకు పాడవడంతో పెట్టుబడి కూడా రాని పరిస్థితి కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరుబుజ్జిలి ఆమదాలవలస మండలాల్లోని వంశధార, నాగావళి పరివాహక లోతట్టు ప్రాంతాల్లో ఇప్పటికే వరి కోతలు పూర్తయ్యాయి. వాటిని పొలాల్లోనే కుప్పలుగా వేశారు. అయితే, ఈ నెల మొదటి వారంలో ఏర్పడిన పెంగల్ తుఫాన్ కారణంగా వర్షాలు పడడంతో ఆ కుప్పలు తడిసి పోయాయి. ఆ తరువాత వరుసగా ఏర్పడిన అల్పపీడనలు రైతులను నట్టేట ముంచాయి. నిత్యం కురుస్తున్న చిరుజల్లులతో వరి ఓదెలు తడిసి ముద్దవుతున్నాయి. అలాగే, పొలాలు, కళ్లాల్లో నిల్వ చేసిన ధాన్యంపై టార్పాలిన్లు, గడ్డి వంటివి కప్పినప్పటికీ అవి నానిపోతున్నాయి. ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం స్థిరంగా కొనసాగుతోంది. దీనివల్ల రానున్న 24 గంటల్లో అనేక ప్రాంతాల్లో చిరు జల్లులు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# గంటకు 65 కి.మీ వేగంతో బలమైన గాలులు



విశాఖపట్నం (చైతన్యరథం): బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం.. బలహీనపడి అల్పపీడనంగా మారిందని విశాఖ వాతావరణ శాఖ అధికారిణి సుధావల్లి తెలిపారు. దీని ప్రభావంతో 1.5 కి.మీ. మేర ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు పేర్కొన్నారు. అల్పపీడన ప్రభావంతో తీరం వెంబడి గంటకు 65 కి.మీ. వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని పోర్టుల వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు చెప్పారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు. వచ్చే 24 గంటలు నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని పేర్కొన్నారు. రానున్న రెండ్రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయి



అమరావతి (చైతన్యరథం): జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లు అమరావతి, పోలవరాన్ని పూర్తిగా గాలికొదిలేశారని దీంతో రాష్ట్రాన్ని సర్వనాశనం అయిందన్నారు. జగన్ ప్రభుత్వం చేసిన అరాచకాలను తట్టుకోలేకనే ప్రజలు వైసీపీకి 11 సీట్లు మాత్రమే ఇచ్చారని ఇది తట్టుకోలేకనే కూటమి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జగన్ ఓటమిని జీర్ణించుకోలేక కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం దారుణమన్నారు. జగన్ ప్రభుత్వం తీరు వల్లే గత ఐదేళ్లు రాష్ట్రం దివాలా తీసిందన్నారు. చంద్రబాబు పోలవరం 72% పూర్తిచేస్తే వైసీపీ ప్రభుత్వం పోలవరం పనులను వదిలేసి చేతులెత్తేసాదని ఆయన మండిపడ్డారు. జగన్ పాలనలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టిన నీచ చరిత్ర జగన్‌దేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు విజయంపై మాట్లాడే నైతిక అర్హత జగన్‌కు లేదన్నారు. రాష్ట్రానికి జగన్ చేసిన ద్రోహాన్ని గుర్తించిన ఏ ఒక్కరూ క్షమించరని అందుకే 11 సీట్లకు పరిమితం చేసిన వైసీపీ నేతలకు సిగ్గు రాలేదని ఆయన విమర్శించారు. జగన్ హయాంలో పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని సరాసరి 15% పెంచిన ఘనుడు జగన్ అని అన్నారు. సంక్షోభాలు సృష్టించి ప్రజలను కష్టాల పాలు చేయడం, వాటిని చూసి పైశాచిక ఆనందాన్ని పొందడం జగన్ నైజం. తన ఐదేళ్ల పాలనలో ఇలాంటి ఎన్నో పైశాచిక ఆనందాలు పొందాడు జగన్. ఇలా తన వికృత చేష్టలతో విద్యుత్ రంగాన్ని కూడా సంక్షోభంలోకి నెట్టేశాడు. 13 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని వేశాడు. అవకతవకలు ,అవినీతితో విద్యుత్ రంగాన్ని కకావికలం చేశాడు. ఈ నిజాలన్నిటిని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ధర్నా చేయడానికి సిగ్గు లేకుండా సిద్ధమయ్యాడు. తుగ్లక్ లాంటి జగన్ చర్యలను తిప్పి కొట్టడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారు అని అన్నారు.

# చంద్రబాబును కలిసిన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

విజయనగరం (చైతన్యరథం): ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబుని గురువారం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కలిశారు. విజయనగరం పార్లమెంటుకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన తెలుగుదేశం సభ్యత్వాల నమోదుపై చంద్రబాబుకు ఎంపీ వివరించారు. సభ్యత్వ నమోదులో ఉత్సాహంగా పాల్గొన్న ఎంపీ కలిశెట్టిని చంద్రబాబు అభినందించారు.

# సాంకేతిక ప్రగతిపై లోతైన అవగాహన ఉండాలి




విశాఖపట్నం (చైతన్యరథం): గీతం డీమ్డ్ వర్సిటీ టెక్నాలజీ విభాగంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ (ఐఈఈఈ) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యాసంస్థలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఈవో), పరిశోధన కేంద్రాల ఆదర్శతమై గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ శాస్త్రవేత్త డాక్టర్ టీ.శ్రీనివాస్ మాట్లాడారు. సాంకేతిక ప్రగతిపై లోతైన అవగాహనతో నూతన ఆవిష్కరణల దిశగా పరిశోధనల ద్వారా ప్రగతిలో భాగస్వామ్యులు కావాలని విద్యార్థులకు సూచించారు. గీతం వంటి విద్యాసంస్థలో సీరావు ద్వారా పరిశోధనలు చేపడితే ప్రభుత్వం నుంచి నిధులు లభిస్తాయని ఐఈఈఈ వైస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మీనారాయణ తెలియజేశారు. డైరెక్టర్ ఆచార్య కె.నాగేంద్రప్రసాద్, ఈఈసీఈ విభాగాధిపతి ఆచార్య బి. భరణిచంద్రకుమార్ విద్యార్థి విభాగం కౌన్సిలర్ డాక్టర్ మహ్మద్ కె.ఎం. బిష్టి. అధ్యక్షురాలు నవ్యశ్రీ సభ్యుడు డాక్టర్ అంబర్ బాజీయ్ ప్యాన్సీ కో- ఆర్డినేటర్ డాక్టర్ బి.సూరిబాబు తదితరులు మాట్లాడారు. కృత్రిమమేథ, సమాచార సాంకతిక రంగంలో వస్తున్న మార్పులు వివరించారు.

# విశాఖలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



పెద్దవాల్తేరు (చైతన్యరథం): సునామీ వచ్చి 20సంవత్సరాలు అయిన సందర్భంగా గంగమ్మ తల్లికి పూజలు చేశారు. పెద్ద జాలరిపేట సముద్ర తీరంలో సునామీ వచ్చి 20ఏళ్లు గడిచిన సందర్భంగా మత్స్యకార కుటుంబాలు పెద్ద సంఖ్యలో కలశలు పట్టుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. గ్రామస్థులంతా సముద్ర తీరానికి పసుపు, కుంకుమ పాలతో చేరుకుని గంగమ్మకు పూజలు చేసి వాటిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు.

# వాహనం నుంచి జారిపడిన మద్యం



పలాస (చైతన్యరథం): మద్యం దుకాణాలకు వాహనంలో తరలిస్తున్న మద్యం సీసాలు రోడ్డుపై జారిపడ్డాయి. దీంతో రూ.1.50 లక్షల విలువైన మద్యం రోడ్డు పాలైంది. వివరాల్లోకి వెళ్తే.. పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని వైన్ షాపులకు మద్యం సరఫరా చేసేందుకు గాను ఎచ్చెర్లలోని బేవరేజస్ యూనిట్ నుంచి మద్యం సీసాలతో మినీ వ్యాన్ బుధవారం ఉదయం బయలుదేరింది. అయితే, పలాస పారసంబ వద్ద జాతీయ రహదారికి సమీపంలో వర్షం కారణంగా మద్యం అట్టపెట్టెలు తడిసిపోయి సీసాలు రోడ్డుపై జారిపడ్డాయి. పారసంబ నుంచి శాసనం రోడ్డు వరకూ రెండు కిలోమీటర్ల పొడవునా మద్యం సీసాలు పడిపోయాయి. విషయం తెలుసుకున్న వ్యాన్ డ్రైవర్ వాహనాన్ని ఆపి పరిశీలించాడు. ఈ సీసాల్లో చాలా వరకు ధ్వంసమవడంతో రోడ్డంతా మద్యం పారింది. కొన్ని సీసాలు పగలకపోవడంతో వాటిని స్థానికులు తీసుకుపోయారు. మొత్తం వీటి విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని అంచనా. ఈ మేరకు వ్యాన్ డ్రైవర్ కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## కోట్లాది మంది అభిమానం రంగాకే సొంతం

● వంగవీటి రంగాకు నివాళులర్పించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): వంగవీటి మోహనరంగా చరిత్రలో నిలిచిపోయిన వ్యక్తి అని.. కోట్లాది మంది ప్రజల అభిమానం ఆయనకే సొంతమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గురువారం శ్రీనివాసరావు పేటలోని అచ్చయ్య దాబా సెంటర్‌లో వంగవీటి మోహన రంగా వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి కాపునేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... మాట ఇస్తే ప్రాణం పోయే వరకు పొరాడే వ్యక్తి వంగవీటి మోహనరంగా అని, కులాలకు, మతాలకు రాజకీయాలకు అతీతంగా వంగవీటి రంగా ప్రజల గుండెల్లో నిలిచారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. పేదల పెన్నిధి అయిన రంగాను 36 ఏళ్లుగా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని, ఆయన ఆశయాల కోసం మనం కృషి చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్రపాటి నాగేశ్వరరావు, ఆళ్ళ హరి, నాగూర్‌వలి, నిమ్మల వెంకటరమణ, మేళంసైదయ్య, యాకోబు, మామిడిరామారావు, వెంకటసాయి, చాంద్, రవీంద్ర, నాజర్‌వలి, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి రంగా 36వ వర్ధంతి



మైలవరం (చైతన్యరథం): పేదలపాలిట పెన్నిధి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, దివంగత నేత వంగవీటి మోహన్‌రంగా 36వ వర్ధంతిని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ కార్యాలయంలో స్థానిక కూటమి నాయకులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వంగవీటి మోహన్‌రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... వంగవీటి మోహన్‌రంగా చేసిన సేవలను స్మరించారు. జోహార్ వంగవీటి రంగా అంటూ నినాదాలు చేశారు. రంగా ఆశయాల సాధనకు తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పజాదర్బార్ నిర్వహించడం హాస్యాస్పదం : యార్లగడ్డ



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబును ఎదుర్కొనే ధైర్యం లేకనే జగన్ అసెంబ్లీకి రావడం లేదని గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. విజయవాడ రామవరప్పాడులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ.. జగన్పై విమర్శలు గుప్పించారు. పులివెందుల పర్యటనలో భాగంగా జగన్ ప్రజాదర్బార్ నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజాదర్బార్లో వచ్చిన ఫిర్యాదులను జగన్ సొంత నిధులతో పరిష్కరిస్తారా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలకు రాకుండానే మైక్ ఇవ్వడం లేదంటూ అసత్యాలు చెబుతున్నారన్నారు. జగన్కు మైక్ ఇవ్వరేమోనన్న ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. శాసనసభకు రాకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే అవుతుందన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారన్నారని, 11 మంది శాసనసభ్యులు ఉంటే ప్రతిపక్ష హెూదా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. వైసీపీకి ప్రతిపక్ష హెూదా ప్రజలే ఇవ్వలేదని యార్లగడ్డ వ్యాఖ్యానించారు.

## లంచాల కేసు దృష్టి మళ్లించడానికే ఛార్జీల నాటకాలు

● జగన్‌పై మండిపడ్డ ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): సౌర విద్యుత్ ఒప్పందాల లంచాల కేసులో అమెరికాలో అడ్డంగా ఇరుక్కున్నది కాక వైకాపా అధ్యక్షుడు జగన్ పోరుబాట పేరిట దృష్టి మళ్లించేందుకు తిప్పలు పడుతున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. మండిపడ్డారు. అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, దిగిపోతూ కూడా భారం వేసి, ఆ భారంపై ఇప్పుడు దొంగ దీక్షలకు దిగడమే అందుకు నిదర్శమని అన్నారు. క్విడ్ ప్రోకోను విద్యుత్ రంగానికి కూడా విస్తరించి అడ్డగోలుగా దోచుకున్న జగన్ రాష్ట్రానికే తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఛార్జీలపై పోరుబాట అనే వైసీపీ నిర్ణయంపై గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో జగన్ తీరును జీవీ ఆంజనేయులు తూర్పార బట్టారు. ఒక్కసారి అధికారం ఇచ్చిన పాపానికి ప్రజలపై రూ.4వేల కోట్ల విద్యుత్ భారం మోపారని, అయిదేళ్లలో మొత్తం రూ.20వేల కోట్లు భారం వేసింది మర్చిపోయారా? అని నిలదీశారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ ఇస్తానని అధికారంలోకి వచ్చిన జగన్... ఆ పథకానికి మంగళం పాడారని అన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాల్ని రూ.1.14 లక్షల కోట్లకు చేర్చి అప్పుల్లో ముంచి దివాళ తీయించింది జగన్ కదా? అని సూటిగా ప్రశ్నించారు. పరిశ్రమలకు పవర్ హాలిడేలు, రైతులకు వద్దన్నా మీటర్లు పెట్టి విద్యుత్ రంగాన్ని చిమ్మచీకట్లలోకి నెట్టిన వ్యక్తి మళ్లీ అదే ముసుగులో ఆందోళనలకు పిలుపునివ్వడాన్ని ఏమనాలో కూడా అర్థం కావడం లేదన్నారు. సరిగ్గా ఎన్నికలకు రెండు నెలల ముందు కూడా రూ.12.5 వేల కోట్ల భారాన్ని ప్రజలపై రుద్దింది నిజం కాదా? అని అన్నారు. విద్యుత్ రంగంలో అయినవారికి దోచిపెట్టడంలో, ఆ దోపిడీలో లంచాల పేరిట అవినీతిచేసి అంతర్జాతీయస్థాయిలో పరువు తీసిన వ్యక్తి జగన్ అని అలాంటి వ్యక్తిని ప్రజలు ఇంకా నమ్ముతారా? అని అన్నారు. మొన్నటికి మొన్న రైతు సమస్యల పేరిట పోరుబాట ఇలానే అట్టర్ ఫ్లాప్ అయిందని, అయినా ఇంకా దింపుడు కళ్లెం ఆశలతో విద్యుత్ పేరిట దీక్షలని సొంత పార్టీనేతలకే జగన్ పరీక్ష పెడుతున్నారన్నారు. రాయలసీమలో, సొంత జిల్లా కడపలో పట్టుమని పదిమందిని ఆందోళనలకు పోగుచేయలేని వ్యక్తి ఇంకా పార్టీని ఏవిధంగా నడిపిస్తారో ఆ ఆపార్టీ నాయకులే అర్థం చేసుకోవాలన్నారు.

## పులివెందుల పులి అంటూ ఇచ్చే ఎలివేషన్లు మానుకోవాలి : మన్నవ



గుంటూరు (చైతన్యరథం): ఐదేళ్ల తన పాలనలో ప్రజలకు పెద్దఎత్తున సమస్యలు సృష్టించిన జగనే... ఇప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తానంటూ బయలుదేరడాన్ని చూస్తుంటే... పిర్రగిల్లి జోల పాడినట్టుగా ఉందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్‌కృష్ణ ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వం సృష్టించిన సమస్యలకు తన సొంత నిధులతో పరిష్కరించాలని, వైసీపీ పాలనలో సామాన్యులే కాకుండా సొంత పార్టీ కార్యకర్తలు, నేతలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. నాడు అధికార మదంతో కళ్ళు నెత్తినెక్కి ప్రవర్తించబట్టే నేడు సొంత ఇలాకాలో కూడా ప్రజలు తిరగబడే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాదర్బార్ పేరుతో గురువారం పులివెందులలో జగన్మోహన్‌రెడ్డి చేసిన డ్రామను సొంత ప్రాంత ప్రజలే ఛీ కొట్టారంటే ప్రజాసేవకు గానీ, రాజకీయాలకు గానీ జగన్ ఎందుకు పనికిరాడనే విషయం మరోసారి తేటతెల్లమైందన్నారు. పులివెందులలో జగన్ ఇంటి అద్దాలనే పగలగొట్టారంటే పరిస్థితులు ఏస్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునని, ఇకపై జగన్ గురించి పులివెందుల పులి అంటూ ఎలివేషన్లు ఇవ్వడం మానుకోవాలని సూచించారు. ఈ మేరకు గురువారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటర్లు కొట్టిన దెబ్బకు 11 సీట్లకే పరిమితమైనా జగన్ బుద్ధిలో ఏమాత్రం మార్పురాకపోవడం బాధాకరమని, కనీసం ఆత్మవిమర్శలేకపోవడం దారుణమన్నారు. తప్పులు చేస్తూ తనను నమ్ముకొన్న కార్యకర్తలకు, నాయకులకు భవిష్యత్తు లేకుండా చేస్తున్న జగన్... ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటున్నారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో ఖజానాను దివాళా తీయించినా చంద్రబాబు తన అనుభవం, కఠోర కష్టంతో కూటమి పక్షాల తోడ్పాటుతో ఆరు నెలల్లోనే నాలుగు వందలకు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి ప్రజల అభిమానం చూరగొన్నారని, బైటపడుతున్న కుంభకోణాల నుంచి డైవర్షన్ రాజకీయాలు చేయాల్సిన అవసరం జగన్‌దే గానీ చంద్రబాబుకు అవసరం లేదని మోహనకృష్ణ వ్యాఖ్యానించారు.

## వంగవీటి ఆశయాలు నేటితరానికి ఆదర్శం

● విజయవాడలో మోహనరంగాకు ఘనంగా నివాళులర్పించిన బొండా ఉమా




విజయవాడ (చైతన్యరథం) : ప్రజానేత వంగవీటి మోహనరంగా ఆశయాలే నేటితరం ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. గురవారం నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్‌లో వాడవాడలా వీధివీధిలో అమరజీవి వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి సభలు వివిధ రూపాలలో బొండా ఉమామహేశ్వరరావు నాయకత్వంలో నిర్వహించారు. వివిధ డివిజన్‌ల పార్టీ సేవా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, రాధా రంగా మిత్రమండలి, బొండా ఉమా అభిమానులు రంగా శిష్యుల ఆధ్వర్యంలో నివాళుల్పరించారు. అనంతరం పేదలకు పళ్లు, పాలు, చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. వివిధ చోట్ల పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... మోహనరంగారావు ఒక చరిత్రకారుడని, అతన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ప్రజాసమస్యల పరిష్కారానికి ముందుకు సాగాలన్నారు. నాడు విజయవాడ ప్రాంతంలో సంఘ వ్యతిరేక శక్తులు, ఆకతాయిలు, రౌడీయిజం చేస్తూ మహిళలపై ఆకృత్యాలు, అత్యాచారాలు చేసేవారిని నగరం నుండి తరిమికొట్టిన చరిత్ర రంగాది అని అన్నారు. కులాలకు, మతాలకు రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరి ప్రేమాభిమానాలు పొందడమే కాకుండా వారి సమస్యలకు పరిష్కారం చూపించారన్నారు. నియోజకవర్గంలో అనేక ఏళ్ళ నుండి నివాసముంటున్న నివాసితులకు ఇళ్లపట్టాల కోసం వాటికి రిజిస్ట్రేషన్‌ల కోసం కార్యాచరణ రూపొందించుకొని ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నానని అన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని సమస్యలు లేని, ప్రజారంజిక పాలనను అందించడమే లక్ష్యమని ఈసందర్భంగా బొండా ఉమాహేశ్వరరావువ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, కార్పొరేటర్‌లు వీరమాచినేని లలిత, కొంగితల లక్ష్మీపతి, మాజీ ఫ్లోర్ లీడర్ ఎరుబోతు రమణారావు, బత్తుల శివ, శేఖర్, సునీల్, కొండపల్లి రూప్‌కుమార్, బేవర వెంకట్రావు, దాసరి జయరాజు, రుక్మిణి, రఘు, బంగారునాయుడు, జాన్ వలి, ఫర్వీన్, లుర్ద్‌రాజు, దుర్గారావు, కంచి ధన శేఖర్, మల్లేశ్వరరావు, మైనంపాటి సుబ్బలక్ష్మి, పైడితులసి, పైడి శ్రీను, తొట్టెంపూడి ఉదయ శంకర్, బొల్లెద్దుల రవిచంద్ర, లబ్బా వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# బీపీసీఎల్ కంపెనీ ఏర్పాటుతో నెల్లూరు జిల్లాకు మహర్దశ

◆కంపెనీ ఏర్పాటుకు కృషి చేసిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు

◆15 అనుబంధ పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం

◆నెల్లూరు పార్లమెంట్ పరిధిలో భారీ పరిశ్రమ ఏర్పాటు కావడం నా అదృష్టం

◆నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పష్టీకరణ



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రామాయపట్నం సమీపంలో 95 వేల కోట్ల పెట్టుబడితో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ కంపెనీ ఏర్పాటు కానుండటం చాలా సంతోషకరమని నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బీపీసీఎల్ కంపెనీ ఏర్పాటు కానుండటం జిల్లా ప్రజలకు ఎంతో గర్వకారణమని, పారిశ్రామికంగా జిల్లా స్వరూపం పూర్తిగా మారిపోతుందని అన్నారు. తాను ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరు జిల్లాలో, తన హయాంలో ఇంత భారీ పరిశ్రమ ఏర్పాటు కావడం చాలా గర్వకారణంగా ఉందని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బీపీసీఎల్ పరిశ్రమ నెల్లూరు జిల్లాలో ఏర్పాటయ్యేలా శ్రమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పరిశ్రమల ఏర్పాటుతో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపుతున్నారని కొనియాడారు. ఆయన దార్శనికతతో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్నారు. అలాగే బీపీసీఎల్ కంపెనీ నెల్లూరు జిల్లాకు రావడంలో చొరవ చూపిన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కి ఎంపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బిపిసిఎల్ ద్వారా జిల్లాలో పారిశ్రామికంగా ఎంతో మేలు జరుగుతుందని, కంపెనీ ఏర్పాటుతో ప్రత్యక్షంగా 5 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కంపెనీ నిర్మాణ సమయంలో దాదాపు 1 లక్ష మందికి ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. బిపిసిఎల్ కంపెనీ 5 వేల ఎకరాల్లో ఏర్పాటు కానుండగా.. తొలిగా ప్రాజెక్టు ముందస్తు కార్యకలాపాల కోసం 6100 కోట్లు కేటాయించారన్నారు. దశల వారీగా దాదాపు 95 వేల కోట్లు పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని ఆయన వ్యాఖ్యానించారు. నెల్లూరు జిల్లాలో ఉన్న వనరులను దృష్టిలో ఉంచుకుని ఇంత భారీ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన బిపిసిఎల్ కంపెనీ ప్రతినిధులకు ఎంపీ వేమిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. బిపిసిఎల్ కంపెనీతో పాటు 15 అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని వివరించారు.

### అనుబంధ పరిశ్రమలు

పెట్రోకెమికల్ ప్లాంట్, లూబ్రికెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్, ఫ్యుయల్ అడిటివ్స్, వ్యాక్స్ ప్రొడక్షన్, ఆఫాల్ట్ ప్రొడక్షన్, సర్ఫర్ రికవరీ ప్లాంట్, కెటలిస్ట్ మానుఫ్యాక్చరింగ్, రిఫైనరీ మెయింటెనెన్స్ సర్వీస్, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్ సిస్టమ్స్, ఎన్విరాన్‌మెంటల్ సర్వీస్, ట్యాంక్ మానుఫ్యాక్చరింగ్, పైప్ మానుఫ్యాక్చరింగ్, వాల్వ్ మానుఫ్యాక్చరింగ్, ఇన్‌సులేషన్ అండ్ రిఫ్రాక్టరీ సర్వీస్, లాజిస్టిక్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ వంటి 15 అనుబంధ పరిశ్రమలు ఏర్పడి లక్షలాది మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. జిల్లా ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మరిన్ని పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఎంపీగా తనవంతు కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు.

# వైసీపీ నేతలు కబ్జా చేసిన భూములను స్వాధీనం చేసుకుంటాం

◆టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ స్పష్టీకరణ




తిరుపతి (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి, చుట్టుపక్కల ఉన్న ఇనాం భూములకు దొంగ పట్టాలు పొందిన వైసీపీ నేతల నుండి ఆ భూములను స్వాధీనం చేసుకుంటామని టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ కబ్జాల వెనుక అప్పటి జిల్లా మంత్రితో పాటు అనేక మంది వైసీపీ పెద్దల హస్తం ఉందన్నారు. గత 5 ఏళ్ళుగా అధికారులు స్టే వెకేషన్ చేయించడం, అప్పీలు వెళ్లకుండా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనందువల్ల తిరుపతి, చుట్టుపక్కల కుంటలు, చెరువులు, వాగులు, పోరంబోకు భూములు ఆక్రమణలకు గురయ్యాయని వివరించారు. దీనివల్ల తిరుపతి లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని అన్నారు. ఇంకా మఠం భూములు ఎయిర్ బైపాస్, రాస్ భవనం చుట్టుపక్కల, తిరుపతి అర్బన్ తహసీల్దార్ కార్యాలయం పక్కనే ఆక్రమణలు, నిర్మాణాలు జరుగుతున్నాయని తెలియజేశారు.

అలాగే పెద్దిరెడ్డి ఇంటి చుట్టుపక్కల ఆయన ఆక్రమణలు, వైకుంఠపురం ఆర్చీ వద్ద, పాల మెయిరీ ఇలా అనేక ప్రాంతాల్లో మఠం భూములు ఆక్రమణలకు గురయ్యాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతంలో ఆక్రమణలకు అంతులేకుండా పోయిందన్నారు.

శ్రీకాళహస్తి పరిసరాల్లో భూ కుంభకోణాలకు అంతే లేదన్నారు. భూమన కుటుంబీకులు తిరుపతి నగర వీధులు సుందరీకరణ పేరిట చేసిన అక్రమాలు, టీటీడీలో చేసిన అక్రమాలు వెలుగులోకి వచ్చాయన్నారు. తిరుపతి జిల్లా పారిశ్రామిక అభివృద్ధి కోసం జిల్లా వ్యాప్తంగా 500 ఎకరాలు సమీకరించడం కోసం ఆదేశించిన సమయంలో ఇప్పటికైనా దేవాదాయ, రెవెన్యూ అధికారులు మేలుకోవాలన్నారు. వైసీపీ హయాంలో అక్రమ పద్ధతుల్లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డి, మాజీ మంత్రి ఆర్కే రోజా, తదితర వైసిపి ముఖ్య నాయకులు కబ్జా చేసిన భూములను విడిపించడం జరుగుతుందని అన్నారు. ఆ భూములను ప్రభుత్వ అవసరాలకు, పేదలకు ఇళ్ల స్థలాలు, టీటీడీ ఉద్యోగస్తుల ఇతర అవసరాలక ఉపయోగపడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం ఆక్రమణదారుల చెరలో ఉన్న భూములను విడిపించి వాటిని కాపాడేందుకు ప్రభుత్వ ఉన్నతాధికారులు న్యాయపరంగా చర్యలు తీసుకునేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళికతో చర్యలు చేపడుతుందని ఆయన తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ ప్రభుత్వంలో మంత్రులుగా పని చేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర రెడ్డి , కరుణాకర్ రెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డి 2000 కోట్ల భూదందాపై విచారణ చేపడతామని నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ హేమంత్ యాదవ్, తిరుపతి పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహరాచారి, తిరుపతి జిల్లా కార్యదర్శి అమ్మగుంట యశ్వంత్ రెడ్డి, తిరుపతి జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రవిశంకర్ యాదవ్, గిరి, శంకర్ యాదవ్ పాల్గొన్నారు.



# భూములు కోల్పోయిన వారికి న్యాయం చేస్తాం

◆మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి భరోసా

మార్కాపురం (చైతన్యరథం): గత వైసీపీ పాలనలో ఆ పార్టీ నాయకుల దౌర్జన్యాలతో భూములు కోల్పోయిన ప్రతిఒక్కరికి ఈ ప్రభుత్వంలో న్యాయం చేస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బోడపాడు గ్రామంలో గురువారం జరిగిన రెవిన్యూ సదస్సుకు ఎమ్మెల్యే కందుల, జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయా హాజరయ్యారు. ఈ సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ, దాదాపు 75 అర్జీలు వచ్చాయని, తక్షణమే ఈ సమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ మార్కాపురం పట్టణ శివారులోని చిన్నరాయునిపల్లి దగ్గర ఉన్న ఇందిరమ్మ ఫేజ్ -1, ఇందిరమ్మ ఫేజ్ -2లో అసంపూర్ణంగా ఉన్న గృహాలను పరిశీలించారు. అనంతరం ఈ కాలనీలకు ఏవిధంగా నీరు , విద్యుత్, సైడ్ డ్రైనేజీలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలో చర్చించారు.

# విద్యుత్ చార్జీల పెంపు పాపం జగన్‌దే

◆టీడీపీ కనిగిరి పట్టణాధ్యక్షుడు తమ్మనేని విమర్శ



కనిగిరి (చైతన్యరథం): విద్యుత్ ఛార్జీల పెంపు పాపం నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదేనని తెలుగుదేశం పార్టీ కనిగిరి పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు. కనిగిరిలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంక్షోభాలు సృష్టించి ప్రజలను కష్టాలపాలు చేయడం, వాటిని చూసి పైశాచిక ఆనందాన్ని పొందడం జగన్ నైజమని మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో జగన్ ఇలాంటి ఎన్నో పైశాచిక ఆనందాలు పొందాడని విమర్శించారు. వికృత చేష్టలతో విద్యుత్ రంగాన్ని కూడా సంక్షోభంలోకి నెట్టేశాడన్నారు. పదమూడుసార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని వేశాడని మండిపడ్డారు. అవకతవకలు ఈ నిజాలన్నిటిని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ధర్నా చేయడానికి సిగ్గు లేకుండా సిద్ధమయ్యాడని ధ్వజమెత్తారు. తుగ్లక్ లాంటి జగన్ చర్యలను తిప్పికొట్టడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో టీడీపీ నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# అసైన్‌మెంట్ భూములను కొనడం, అమ్మడం నేరం

◆ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్పష్టీకరణ

వింజమూరు (చైతన్యరథం): అసైన్‌మెంట్ భూములను కొనడం, అమ్మడం నేరమని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 700 రెవిన్యూ సమస్యలు, తన దృష్టికి వచ్చాయని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గురువారం వింజమూరు మండలం శంకవరం గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాద్రిపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామాలయం స్లాబు నిర్మాణానికి ఎమ్మెల్యే కాకర్ల కొబ్బరికాయ కొట్టి పనిని ప్రారంభించారు. అనంతరం స్లాబ్ పనులను పరిశీలించారు. బీసీలు నిర్మించుకుంటున్న ఈ రామాలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి సుమారు పది లక్షల రూపాయలు ఎండోమెంట్ ద్వారా నిధులు వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఎండోమెంట్ వారి పర్యవేక్షణలో, వారి కొలతల ప్రకారం నిర్మాణం జరుపుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కొంతమంది ప్రభుత్వ భూములను, పట్టాలు పొంది అమ్ముకుంటున్నారని, మా పొలాలను కూడా వారు అమ్ముకున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసైన్మెంట్ భూములు, ప్రభుత్వ భూములను అమ్మడం కొనడం నేరమని, అటువంటివి జరిగి ఉంటే సహించేది లేదన్నారు. చట్టపరమైన చర్యలకు సిఫారసు చేస్తానని తెలిపారు.

మునుపెన్నడు లేని విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 150 చెరువులలో వర్షపు నీరు చేరిందని, మెట్ట ప్రాంతానికి ఇది ఒక శుభ పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకినపల్లి ఓబుల్ రెడ్డి, శంఖవరం, వెంకటాద్రిపాలెం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్ చార్జీలపై జగన్ ధర్నా సిగ్గు చేటు

◆దర్శి టీడీపీ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి ధ్వజం



దర్శి (చైతన్యరథం): సౌర విద్యుత్ ఒప్పందాల లంచాల కేసులో అమెరికాలో అడ్డంగా ఇరుక్కున్నది కాక వైకాపా అధ్యక్షుడు జగన్ పోరుబాట పేరిట దృష్టి మళ్లించేందుకు తిప్పలు పడుతున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మండిపడ్డారు. అయిదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు 13సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, దిగిపోతూ కూడా భారం వేసి, ఆ భారంపై ఇప్పుడు దొంగ దీక్షలకు దిగడమే అందుకు నిదర్శమని ఆమె దుయ్యబట్టారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఛార్జీలపై పోరుబాట అన్న వైకాపా నిర్ణయంపై గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో జగన్ తీరును ఆమె తూర్పారబట్టారు. మొన్నటికి మొన్న రైతు సమస్యల పేరిట పోరుబాట అట్టర్ ఫ్లాప్ అయిందని, అయినా ఇంకా దింపుడు కళ్లెం ఆశలతో విద్యుత్ పేరిట దీక్షలని సొంత పార్టీనేతలకే జగన్ పరీక్ష పెడుతున్నారన్నారు.

జోన్-5
నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప
చైతన్యరథం

# వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలి

◆అధికారులకు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశం



రాయదుర్గం (చైతన్యరథం): అనంతపురం జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన ధరతో సకాలంలో కొనుగోలు చేయాలని జిల్లా పౌర సరఫరా శాఖ అధికారులను ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశించారు. రాయదుర్గం, శింగనమల నియోజకవర్గాల్లో 37,500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండిస్తే, తాజాగా ప్రభుత్వం 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసిందన్నారు. బహిరంగ మార్కెట్లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకన్నా సుమారు రూ.200 నుంచి 250 వరకు తక్కువ ధర పలుకుతుండటంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించడానికి ముందుకు రావడం లేదన్నారు. ప్రభుత్వం వెనువెంటనే డబ్బులు చెల్లిస్తున్నందువల్ల ఎక్కువ మంది రైతులు వారి ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖకు అమ్ముకోవడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలో మరికొంత ధాన్యాన్ని సేకరించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మంజరు జిలానీని కోరారు.



కడపలోని తన నివాసంలో గురువారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించి మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవీరెడ్డి

## వధూవరులను ఆశీర్వదించిన కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి

కడప (చైతన్యరథం): నగర పరిధిలోని బుడగజంగం కాలనీలో ఉన్న ధూపంరాజు, అంజనమ్మ కుమార్తె, పవన్ కళ్యాణ్ వివాహ వేడుకలు స్థానిక బుడగ జంగం కాలనీలో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకకు తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీలో చురుకైన కార్యకర్తగా ఉంటూ కాలనీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ధూపంరాజును అభినందించారు. డివిజన్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంజాయి సాలయ్య, అంకమ్మ , మహేష్, రేణుక , లక్ష్మీ దేవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





కడప నగరంలోని మాసాపేట గెలాక్సీ అపార్ట్మెంట్ వద్ద గురువారం 8వ డివిజన్ కార్పొరేటర్ లక్ష్మీదేవి, బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు వంద కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలో చేరినప్పటి దృశ్యం




## నేడు జ్యోతి ఫుడ్స్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా

ప్రొద్దుటూరు (చైతన్యరథం): ప్రొద్దుటూరులో శుక్రవారం సుమారు 300 మందికి ఉపాధి అవకాశాలు కల్పించేలా మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జ్యోతి ఫుడ్స్ అధినేత జక్కా పెద్దన్న తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేసేందుకు జ్యోతి ఫుడ్స్ ఆధ్వర్యంలో వివిధ రకాలైన నాన్ వెజ్ పచ్చళ్ళు , ఫామింగ్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. అందులో పని చేయడానికి రాయలసీమ ప్రాంత వాసులకే ఉద్యోగావకాశాలు కల్పించాలన్న సంకల్పంతో ప్రొద్దుటూరు పట్టణంలో మూడు రోజులపాటు 27,28,29 తేదీలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే జ్యోతి ఆధ్వర్యంలో తెలంగాణలో పెద్దఎత్తున ఉత్పత్తులు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణంలో నిరుద్యోగ యువత పెద్దఎత్తున పాల్గొని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జ్యోతి ఫుడ్స్ కంపెనీ లోగో ఆవిష్కరణకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సదాశివ, అజయ్, సుబ్బారావు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమవుతున్న ఆలయ భూములను పరిరక్షించాలి: ఆర్డీఓ

చెన్నూరు (చైతన్యరథం): కౌలు పేరుతో కొంతమంది ఆలయ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారని, ఆ భూములను దేవాదాయ శాఖ అధికారులు పరిశీలించి పరిరక్షించాలని ఆర్డీవో పాలపర్తి జాన్ ఎర్విన్ అధికారులను ఆదేశిచారు. గురువారం స్థానిక ఒకటవ సచివాలయం ఆవరణలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు కడప ఆర్డీవో జాన్ ఎర్విన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నాగేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యుడు జి.శివారెడ్డి ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తూ వినతిపత్రం సమర్పించారు. ఇందులో ముఖ్యంగా స్థానిక ప్రసన్న వెంకటేశ్వర స్వామి (కోట్ల స్వామి) ఆలయానికి చెందిన దాదాపు 8 ఎకరాల భూమి కౌలు పేరుతో మండలంలోని ముండ్లపల్లి, రాచినాయపల్లి, ఉప్పరపల్లిలో ఉన్నదని తెలియజేశారు. . దీనిపై స్పందించిన ఆర్డిఓ దేవాదాయ శాఖ అధికారులకు ఈ అర్జీని అందజేసి దేవాలయ భూములను పరిరక్షించాలని ఆదేశించారు.

# దేశ సంస్కృతి, సాంప్రదాయాలు గొప్పవి

◆యోగి వేమన యూనివర్సిటీ వీసీ కృష్ణారెడ్డి స్పష్టీకరణ

కడప (చైతన్యరథం) : భారతదేశంలో విభిన్న సంస్కృతి, సాంప్రదాయాలు ఉన్నా మనమంతా ఒక్కటే అని యోగి వేమన యూనివర్సిటీ వైస్ ఛాన్స లర్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన యూనివర్సిటీ ప్రాంగణంలో భారత ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో గురువారం ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ విశాఖపట్నానికి చెందిన యువత కడప జిల్లా చరిత్రను, విశిష్టతను తెలుసుకొనేందుకు ఇక్కడకు రావడం అభినందనీయమన్నారు. డిసెంబర్ 26 నుండి 30వ తేదీ వరకు జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలను యువత సందర్శిస్తారని తెలిపారు. ఇతర ప్రాంతాలలోని వారసత్వ కట్టడాలను చూడదం ద్వారా సమాజంపై యువతకు ఒక అవగాహన ఏర్పడుతుందని అన్నారు. సమాజంలో ఎదిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని అన్నారు. అనంతరం వైవియు కళాశాల ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో వారసత్వ కట్టడాలు, చరిత్రకు బహు ప్రాముఖ్యత ఉందన్నారు. వైవియు రిజిస్ట్రార్ పుత్తా పద్మ మాట్లాడుతూ యువజనుల కోసం ప్రత్యేకంగా సంస్కృతి సాంప్రదాయాల కోసం ఇలాంటి వేదికలు రూపొందించినప్పుడు ప్రతిఒక్కరూ ముందడుగు వేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైవియూ ఎన్ఎస్ఎస్ లక్ష్మి, నెహ్రూ యువ కేంద్ర అకౌంట్స్ ఆఫీసర్ బాబురెడ్డి, సిబ్బంది , జాతీయ సేవ కార్యకర్తలు, విశాఖ యువత పాల్గొన్నారు.



# శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు

శ్రీశైలం (చైతన్యరథం): శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకూ జరుగుతాయి. 11 రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాల కోసం దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నది. ఉత్సవ ఏర్పాట్లలో భాగంగా భక్తులు సేద తీరడానికి పలుచోట్ల చలువ పందిళ్లు వేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం సంప్రదాయబద్ధంగా పూజాధికాలు జరిపి ఈ పనులు ప్రారంభించారు. ఆలయ మాడ వీధులు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ఉద్యానవనాలు, దేవస్థాన సత్ర ప్రాంగణాలు, ఆరు బయలు ప్రదేశాలు మొదలైన చోట్ల ఈ చలువ పందిళ్లు వేస్తున్నారు.

ఈ సందర్భంగా ఈఓ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో వీలైనన్ని ఎక్కువ ప్రదేశాల్లో చలువ పందిళ్లు వేయాలని సూచించారు. అన్ని చోట్ల కూడా తగినంత విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. మంచినీటి వసతి కూడా ఉండాలని చెప్పారు. బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19న ప్రారంభం అవుతున్నా భక్తులు ముందస్తుగానే క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు. అందువల్ల బ్రహ్మోత్సవ ఏర్పాట్లన్నీ ఫిబ్రవరి మొదటి వారంలోపే పూర్తికావాలని, తదనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ ఎం శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం నర్సింహారెడ్డి, పలువురు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# ఇండియా కూటమిలో ముదిరిన విభేదాలు

న్యూఢిల్లీ: ఇండియా కూటమిలో విభేదాలు రోజురోజుకి ముదిరిపోతున్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. దేశ రాజధాని ఢిల్లీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్‌ను దూరం పెట్టాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. 'ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీకి మేలు చేకూరేందుకు కాంగ్రెస్ అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ బీజేపీ స్క్రిప్ట్ చదివారు. ఆయన హద్దులు దాటి మా పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 24 గంటల్లో పార్టీ ఆయనపై చర్యలు తీసుకోవాలి. లేదంటే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్‌ను తప్పించేందుకు ఇతర పార్టీలతో మాట్లాడతాం' అని ఆప్ నేత సంజయ్ సింగ్ పేర్కొన్నారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమితో పొత్తు లేకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని ఇప్పటికే కేజ్రీవాల్ ప్రకటించారు. ఈక్రమంలో కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ ఆప్‌ను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.

### కాంగ్రెస్‌పై ఆప్ ఆగ్రహం



2013లో 40 రోజుల పాటు ఆప్‌కు మద్దతివ్వడం కాంగ్రెస్ చేసిన అతి పెద్ద తప్పిదమన్నారు. అందువల్లే ఢిల్లీలో కాంగ్రెస్ బలహీనపడిందని, తాము చేసిన ఆ పొరపాటును ఇప్పటికైనా సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, ఇది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు. దేశ రాజధానిలో కాలుష్య నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, మౌలిక సదుపాయాల కల్పనలో విఫలమయ్యాయంటూ ఆప్, బీజేపీలపై అజయ్ మాకెన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దీనిపై ఆప్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది.

కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్‌గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకెంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈక్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నాయకత్వానికి మెజార్టీ పార్టీలు జై కొడుతున్నాయి. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

## డీఎంకేను గద్దె దింపేవరకూ చెప్పులు వేసుకోను

◆ఆరు కొరడా దెబ్బలు తింటా..

◆బీజేపీ తమిళనాడు శాఖ అధ్యక్షుడు అన్నామలై శపథం



చెన్నై: భారతీయ జనతా పార్టీ తమిళనాడు శాఖ అధ్యక్షుడు కే అన్నామలై సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నుంచి రాష్ట్రంలోని డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించే వరకూ పాదరక్షలు వాడబోనని శపథం చేశారు. అన్నామలై ప్రభుత్వ యూనివర్సిటీలో లైంగిక దాడి కేసులో ప్రభుత్వ వైఖరికి నిరసనగా ప్రతి శుక్రవారం తన ఇంటి ముందు ఆరు కొరడా దెబ్బలు తింటానని గురువారం చెన్నైలో మీడియాకు చెప్పారు. ఈ కేసులో బాధితురాలి పేరు, ఫోన్ నంబర్, వ్యక్తిగత వివరాలు వెల్లడించడం పట్ల మండిపడ్డారు.

'ఎఫ్ఐఆర్ పబ్లిక్ డొమైన్ ఎలా అయింది? ఎఫ్ఐఆర్ లీక్ చేయడం ద్వారా బాధితురాలి గుర్తింపును బహిర్గతం చేశారు. ఇది బాధితురాలి పట్ల ప్రభుత్వం, పోలీసుల వైఖరిని తెలియజేస్తున్నది. ఎఫ్ఐఆర్ లీక్ చేసినందుకు పోలీసులు, డీఎంకే సిగ్గుపడాలి. నిర్భయ నిధి ఎక్కడ.. అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఎందుకు సీసీటీవీ కెమెరా లేదు' అని అన్నామలై మండిపడ్డారు.

రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎస్ రేగుపతిపై అన్నామలై ధ్వజమెత్తారు. మూడు నెలలుగా రాష్ట్రం ప్రశాంతంగా ఉందని, లండన్ నుంచి అన్నామలై రాకతోనే రాష్ట్రంలో గందరగోళం నెలకొందని రాష్ట్ర మంత్రి రేగుపతి వ్యాఖ్యానించారు. ఇటువంటి మకిలి రాజకీయాలకు చరమగీతం పాడతామన్నారు. వచ్చే 48 రోజులపాటు ఉపవాస దీక్ష చేపడతామని అన్నామలై వెల్లడించారు. ఫిబ్రవరి రెండో వారం నుంచి ఆరు అరుపడాయి వీడు (మురుగన్)ను దర్శించుకుంటా. రాష్ట్రంలో పరిస్థితిపై మురుగన్‌కు ఫిర్యాదు చేస్తా' అని తెలిపారు.



## చలి తీవ్రతకు వణుకుతున్న ఉత్తరాది

◆హిమాచల్‌కు ఆరెంజ్ అలర్ట్

◆226 రోడ్లు మూసివేత

చలి తీవ్రతకు ఉత్తర భారతం గజగజ వణికిపోతోంది. జమ్ము కశ్మీర్, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్‌ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై భారీగా మంచు పేరుకుపోయింది. ఈ పరిస్థితుల్లో ప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు.

హిమాచల్‌ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్ర చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.

ఇదిలావుండగా ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఇది మరో 2 నుంచి 3 డిగ్రీల వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.

## ఆధారాల్లేకుండా ఈవీఎంలను నిందించలేం

◆ఎన్సీపీ(ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే వ్యాఖ్య




పుణె: ఆధారాల్లేకుండా ఈవీఎంలను నిందించలేమని ఎన్సీపీ(ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే కీలక వ్యాఖ్యలు చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో అవకతవకలపై కొందరు ఆరోపణలు చేస్తున్నారని... ఇందులో వాస్తవాలను బయటకు తీసుకొచ్చేలా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బారామతి నుంచి పరాజయం పాలైన తమ పార్టీ అభ్యర్థి యోగేంద్ర పవార్ రీకౌంటింగ్ కోరడం సరికాదని సుప్రియ అభిప్రాయపడ్డారు. ఆ పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని సూచించగా.. ఆయన వెనక్కి తీసుకున్నారని గురువారం ఆమె మీడియాకు వెల్లడించారు.

ఈవీఎంల ద్వారా జరిగిన ఎన్నికల్లోనే తాను నాలుగుసార్లు ఎంపీగా ఎన్నికైనప్పుడు.. అందులో స్కామ్ ఉందని ఎలా చెప్పగలనన్నారు. కాకపోతే, ఓటర్ల జాబితాపై అనేకమంది ప్రశ్నలు లేవనెత్తుతున్నారని.. అందువల్ల ఈవీఎంలు అయినా, బ్యాలెట్ అయినా పారదర్శకంగా జరిగితే ఎలాంటి సమస్య ఉండదని, ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు. ప్రజలు బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరగాలని కోరుకుంటే అలాగే చేయాలని, అందుకు ఇబ్బందేంటని సుప్రియా సూలే ప్రశ్నించారు.

## ఐఏఆర్ఐ డైరెక్టర్‌గా చెరుకుమల్లి

◆తొలిసారిగా తెలుగు వ్యక్తి నియామకం



హైదరాబాద్ : భారత వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్ (ఐఏఆర్ఐ)గా డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఐఏఆర్ఐ అధిపతిగా ఎంపికైన తొలి తెలుగు శాస్త్రవేత్త చెరుకుమల్లి శ్రీనివాసరావు కావడం గమనార్హం. ప్రస్తుతం నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్‌గా ఉన్న శ్రీనివాసరావు ఐఏఆర్ఐ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. కృష్ణా జిల్లా అనిగండ్లపాడులో 1965 అక్టోబర్ 4వ తేదీన శ్రీనివాసరావు జన్మించారు. 1975 -80 వరకు అనిగండ్లపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యనభ్యసించారు. బాపట్ల వ్యవసాయ కాలేజీలో అగ్రికల్చరల్ బీఎస్సీ పట్టా అందుకున్నారు. ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఇజ్రాయెల్ టెల్ అవీవ్ యూనివర్సిటీలో పోస్ట్-డాక్టోరల్ చేసిన శ్రీనివాసరావు.. భారత్‌లోని పలు పరిశోధన సంస్థల్లో వివిధ హోదాల్లో సేవలందించారు.

## నటుడు ఆదిత్య ఓం ఔదార్యం.. గిరిజన గ్రామానికి తాగునీరు

హైదరాబాద్: ఆదిత్య ఓం.. ఈ నటుడు లాహిరి లాహిరి లాహిరి సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఆదిత్య ఓం గతేడాది నాతో నేను సినిమాలో కీలకపాత్రలో కనిపించాడు. ఈ ఏడాది పాపులర్ టీవీ రియాలిటీ షో బిగ్‌బాస్ సీజన్ 8లో కూడా సందడి చేశాడు. ఆదిత్య ఓం ప్రస్తుతం బంధీ సినిమాలో నటిస్తున్నాడు. ఓవైపు నటిస్తూనే మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషిస్తున్నాడు.

ఆదిత్య ఓం తెలంగాణలోని గిరిజన గ్రామం చెరుపల్లిలో నీటి సమస్యను పరిష్కరించేందుకు ముందుకొచ్చి తన గొప్ప మనసు చాటుకున్నాడు. కలుషితమైన నీటి ద్వారా సంక్రమించే వ్యాధులతో అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని.. చెరుపల్లి, ఇరుగు పొరుగుల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రారంభించాడు. ఈ ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి సంక్రాంతి పండుగ సందర్భంగా ఆ ఊరి జనాలకు అందించే దిశగా ముందుకెళ్తున్నాడు. ఈ ప్లాంట్ ద్వారా వచ్చే సురక్షితమైన నీటితో అనారోగ్య సమస్యలు దూరం కానున్నాయి. ఈ నేపథ్యంలో చెరుపల్లి గ్రామస్తులు ఆదిత్య ఓంకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

